# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow


పేజీలు 10

శనివారం, సెప్టెంబరు 28, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సీఎంఆర్ఎఫ్‌కు రిలయన్స్ విరాళం రూ.20కోట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 27: వరద బాధితుల సహాయార్థం రిలయన్స్ ఫౌండేషన్ రూ.20కోట్ల విరాళాన్ని ప్రకటించింది. సంబంధిత చెక్కును రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ తరపున ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని నివాసంలో కలిసి అందజేశారు. వీరి వెంట మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు.






## ఓట్లు వేసిన ఖర్మానికి ఇళ్లు కూలగొడతారా?

**కాంగ్రెస్‌కు పోయే కాలం దగ్గర పడింది..**

**పేదలతో పెట్టుకున్న ఏ సర్కారూ బాగుపడదు: ఈటల**

అల్వాల్, సెప్టెంబరు 27: అప్పట్లో ఇందిరాగాంధీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ ఇళ్లు కూలగొడుతుందని.. తెలంగాణలో నిజాం సర్కారు కంటే దుర్మార్గమైన పాలనను రేవంత్ రెడ్డి చేస్తున్నారని, హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. పేదలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బాగుపడినట్లు చరిత్రలోనే లేదని, పేదలకు కళ్లనీళ్లు పెట్టించిన వారికి ఎప్పుడూ మంచి జరగదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అంటే పేదల కోసమే ఉంటుందని, పేదలకు ఇళ్లు కట్టిస్తారని ఒకవైపు చెబుతూనే ఓట్లు వేసిన ఖర్మానికి పేదల ఇళ్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాని పోయే కాలం వచ్చిందని.. కేసీఆర్ నైజం బయటపడటానికి ఆరేళ్లు పడితే.. రేవంత్ సర్కార్ నైజం తెలవడానికి ఆరు నెలలు కూడా పట్టలేదన్నారు. అల్వాల్ జోన్నబండ పరిసర ప్రాంతాల్లో ఇళ్లు కట్టుకున్న 70 మంది పేదల ఇళ్లకు అల్వాల్ తహసీల్దార్ నోటీసులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జోన్నబండను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.



# హెచ్‌సీఎల్ కొత్త ప్రాంగణం

**5 వేల మందికి ఉద్యోగావకాశాలు**

**నూతన క్యాంపస్ ప్రారంభోత్సవానికి సీఎంకు ఆహ్వానం**

హైదరాబాద్: హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తమ కొత్త క్యాంపస్‌ను త్వరలో హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ప్రారంభించనుంది. ఇందులో అదనంగా 5 వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగాలను కల్పించనుంది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ప్రాంగణ విశేషాలను సీఎంకు వివరించారు. కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆమె ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "విద్యార్థులకు మెరుగైన శిక్షణతో పాటు, విద్యా వనరులను విస్తరించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో హెచ్‌సీఎల్ భాగస్వామ్యం ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువకులకు ప్రయోజనం చేకూర్చే నైపుణ్యాభివృద్ధికి హెచ్‌సీఎల్‌తో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో ఇప్పటికే ఉపాధి అవకాశాల కల్పనకు హెచ్‌సీఎల్ విశేషంగా కృషిచేస్తోంది. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుంది. యువతకు ఉద్యోగావకాశాలను కల్పించటంతో పాటు.. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి హెచ్‌సీఎల్ వ్యూహాత్మక భాగస్వామ్యం దోహదపడుతుంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాలను నేర్పించి సాధికారత కల్పించేందుకు చేపట్టే కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని రోష్నీ నాడార్ అన్నారు. ఉపాధి అవకాశాలతో పాటు సాంకేతిక సామర్థ్యాలను 'హెచ్‌సీఎల్ గువి' పెంపొందిస్తుందని ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీతో పాటు హెచ్‌సీఎల్ విద్యా కార్యక్రమాలను తెలంగాణలో ఉన్న ఇతర విశ్వవిద్యాలయాలకు విస్తరించే ప్రణాళికలను సమావేశంలో చర్చించారు.



## మేము నిర్మిస్తే కాంగ్రెస్ కూల్చేస్తోంది: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబరు 27: బీఆర్ఎస్ విధానం నిర్మాణాలయితే కాంగ్రెసది విధ్వంసమని, తాము నిర్మిస్తే వారు కూల్చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షల సంఖ్యలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మిస్తే హైడ్రాపేరిట కాంగ్రెస్ సర్కారు ఇళ్లను కూల్చేస్తోందంటూ ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

హైదరాబాద్‌లో కేసీఆర్ నిర్మించిన లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లనే మూసీనది నిర్వాసితులకు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. లక్ష ఇండ్లు రాత్రికిరాత్రే ఎక్కడనుంచి పుట్టుకొచ్చాయని ప్రశ్నించారు.

## నేను నిద్రపోను.. సీఎంను నిద్రపోనివ్వను

**రుణ మాఫీ పూర్తి చేసే వరకూ వదిలిపెట్టను**

**రైతులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తాం: హరీశ్**



సిద్దిపేట, సెప్టెంబరు 27: నూటికి నూరు శాతం రైతు రుణ మాఫీ పూర్తయ్యే వరకూ తాను నిద్రపోనని, సీఎం రేవంత్‌రెడ్డిని నిద్రపోనివ్వనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. అవసరమైతే రేవంత్‌రెడ్డి గుండెల్లో నిద్రపోతానని వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిర్వహించిన రైతు ధర్నాకు ఆయన హాజరయ్యారు. రుణమాఫీ అందని రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ కష్టాలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ రుణాలు పొందిన వారిలో చాలా మందికి మాఫీ కాలేదనడానికి ఈ ధర్నాకు వచ్చిన రైతులే నిదర్శనమన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రుణ మాఫీ అందని రైతులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తానని ప్రకటించారు. మరోవైపు.. వానాకాలం సీజన్ పంటలు చేతికొచ్చే సమయం వచ్చినా.. రైతు భరోసా డబ్బులు విడుదల చేయలేదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు బోనస్ ఇస్తామన్న రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సన్నాల బోనస్ కూడా పెద్ద బోగస్సే అని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలన్ని ఎగ్గొట్టడమే రేవంత్ పాలసీ అని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి తన ఇంటి పేరును ఎనుములకు బదులు ఎగవేతలగా మార్చుకోవాలని సూచించారు.

# పొంగులేటి కుటుంబసభ్యుల ఇళ్లలో ఈడీ సోదాలు



**సోదాల సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నం.17లోని ఇంటి వద్ద సీఆర్‌పీఎఫ్ బందోబస్తు**

హైదరాబాద్: ఖరీదైన చేతి గడియారాల కొనుగోలుకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. దిల్లీ నుంచి వచ్చిన ఈడీ అధికారులు స్థానిక అధికారుల సహకారంతో ఈ సోదాలు జరిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 17లో ఉన్న ఇల్లు, బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని రాఘవ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంతో పాటు మొత్తం అయిదు ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. ఉదయం 9 గంటలకు మొదలైన తనిఖీలు రాత్రి పొద్దుపోయే వరకూ కొనసాగాయి. హిమాయత్‌సాగర్‌లోని పొంగులేటి నివాసంలో ఆయన కుమారుడు హర్షరెడ్డిని ఈడీ అధికారులు విచారించారు. ఈ ఇంట్లో ఈడీ సోదాలు జరగలేదని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

**ఇదీ కేసు..**

ఈ ఏడాది ఫిబ్రవరి 5న సింగపూర్ నుంచి చెన్నై వచ్చిన ముబీన్ అనే వ్యక్తి నుంచి కస్టమ్స్ అధికారులు ఖరీదైన చేతి గడియారాలు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, ముబీన్‌ను విచారించిన కస్టమ్స్ అధికారులు.. అతడు రూ.1.73 కోట్ల విలువైన రెండు వాచీలను పొంగులేటి కుమారుడు హర్షరెడ్డి కోసం తెచ్చాడని, అందుకు

- మిగతా 2వ పేజీలో

## గ్రామాల్లోనే సమావేశాలు పెడతాం

**రేషన్ కార్డుల కోసం గాంధీభవన్‌కు రావద్దు**

**'మంత్రితో ముఖాముఖి'లో ఉత్తమ్**

**రెండో రోజూ వినతుల వెల్లువ**

**320 అర్జీలు స్వీకరించిన మంత్రి**

హైదరాబాద్, సెప్టెంబరు 27: రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డుల కోసం ప్రజలు 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమానికి రావాల్సిన అవసరంలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. వీటి మంజూరుకు సంబంధించి త్వరలోనే గ్రామాలు, వార్డుల్లో ప్రభుత్వం ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తుందని చెప్పారు. ఆ సమావేశాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టీపీసీసీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో నిర్వహిస్తున్న 'మంత్రితో ముఖాముఖి'లో శుక్రవారం రెండోరోజు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. వివిధ సమస్యలపై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజల నుంచి 320 వరకూ అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరినీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాల్సిందిగా సూచించారు. కాగా, మంత్రినే నేరుగా కలిసి తమ సమస్య చెప్పుకొనే అవకాశం ఉండడంతో ప్రజలు పెద్ద ఎత్తున గాంధీభవన్‌కు వచ్చారు. వీరిలో ఇల్లు, రేషన్‌కార్డు కోసం వచ్చినవారే ఎక్కువ మంది ఉన్నారు. వీరితోపాటు భూసమస్యలపై, ఉద్యోగుల బదిలీలకు సంబంధించి జీవో

- మిగతా 2వ పేజీలో

# మా ఇళ్లు కూల్చొద్దు.. గో బ్యాక్!

దిల్‌సుఖ్‌నగర్, నార్సింగ్ సెప్టెంబరు 27: మూసీ సుందరీకరణలో భాగంగా నది పరీవాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చివేయాలని సర్కారు నిర్ణయించడం, ఆ ఇళ్లకు మార్కింగ్ చేస్తుండటంతో బాధితుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. సర్వే కోసం, మార్కింగ్ కోసం వస్తున్న అధికారులను ఎక్కడికక్కడ బాధితులు అడ్డుకుంటున్నారు. 'మా ఇళ్లు కూల్చొద్దు.. గో బ్యాక్' అంటూ ధర్నాలు చేస్తున్నారు. శుక్రవారం మూసీ పరీవాహక ప్రాంతాల్లో మార్కింగ్ చేసేందుకు వచ్చిన అధికారులను బాధితులు అడ్డుకున్నారు. చైతన్యపురి డివిజన్ మూసీ పరీవాహక ప్రాంతంలోని వినాయకనగర్ కాలనీ, న్యూ మారుతినగర్, ఫణిగిరి కాలనీ, లక్ష్మీనర్సింహా కాలనీ, ఇందిరానగర్, గణేశ్‌పురి, ద్వారకాపురం, భవానీనగర్, సత్యనగర్, వెంకటసాయినగర్‌లో శుక్రవారం కూడా జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ, హౌజింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు సర్వే, మార్కింగ్ పనులు చేపట్టారు.

ఈ సందర్భంగా స్థానికులకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం తలెత్తింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అధికారులు సర్వే చేయడంతోపాటు, మార్కింగ్ పనులు చేపట్టారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెళ్లేందుకు ఆసక్తి ఉందా? లేదా? అని



ప్రశ్నించి ఆ వివరాలను కూడ నమోదు చేశారు. ఆసక్తి ఉన్నవారిని వెంటనే అక్కడకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆసక్తిలేని వారు తమకు ఇష్టం లేదని చెప్పడంతో రెవెన్యూ అధికారులు వారి కళ్లముందే ఆ సర్వే ధరఖాస్తులో ఆసక్తిలేదు (నాట్ విల్లింగ్) అని నమోదు చేశారు. మూసీ పరీవాహక ప్రాంతాలను సందర్శించేందుకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక కార్పొరేటర్‌లు రంగా నర్సింహాగుప్తా, పవన్‌లతో కలిసి ఆయా కాలనీలలో పర్యటించారు. అన్ని కాలనీల్లో పర్యటించిన అనంతరం ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈటల రాజేందర్ న్యూ మారుతినగర్ కాలనీలో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు.

కార్పొరేటర్ రంగా నర్సింహాగుప్తా వెంటనే తన అనుచరులతో కలిసి మార్కింగ్ చేస్తున్న స్థలం వద్దకు వెళ్లి 'గో బ్యాక్... గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో గండిమైసమ్మ తహసీల్దార్ మతీన్, కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తాల మధ్య తీవ్రవాగ్వివాదం నెలకొంది. నివాసితులను ఎందుకు బెదిరిస్తున్నారని నర్సింహాగుప్తా నిలదీయడంతో తోపులాట జరిగింది. ఆ

- మిగతా 2వ పేజీలో



## కోర్టు ఉత్తర్వులు ఉన్నా పట్టించుకోరా?

**స్టే ఉండగా ఎలా కూల్చుతారు?**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్, అమీన్‌పూర్**

**తహసీల్దార్ హాజరై వివరణ ఇవ్వాలి: హైకోర్టు**

**ఆదివారం కూల్చొద్దని సుప్రీం చెప్పింది**

**బాధితులకు అవకాశం ఇవ్వకపోవడం అక్రమం**

హైదరాబాద్, సెప్టెంబరు 27: అక్రమ నిర్మాణాలంటూ ఆగమేఘాల మీద భవనాలను కూల్చివేస్తున్న హైడ్రా తీరును హైకోర్టు తప్పుపట్టింది. ఏ అధికారంతో కూల్చివేస్తున్నారో చెప్పాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశించింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ భవనాన్ని ఎలా కూల్చారని నిలదీసింది. ఏ అధికారం, ఏ చట్టప్రకారం ఇళ్ల కూలివేతలు చేపడుతున్నారో చెప్పాలంటూ హైడ్రాకు ఆదేశాలు జారీచేసింది.

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 28 సెప్టెంబరు 2024



# గ్రామాల్లోనే సమావేశాలు పెడతాం

- మొదటిపేజీ తరువాయి

317 సమస్యపై, సహారా ఇండియాలో ముదుపరులు తమ సమస్యలపైన పలువురు వినతిపత్రాలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో మల్లన్నసాగర్ ముంపు బాధితులు వచ్చి తమకు న్యాయమైన పరిహారం ఇప్పించాలని మంత్రిని కోరారు. పలువురు దివ్యాంగులు తమకు ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నారు. వచ్చిన దరఖాస్తులను శాఖల వారీగా నమోదు చేసుకున్న గాంధీభవన్ సిబ్బంది.. వాటిని టీపీసీసీ చీఫ్ లెటర్‌తోపాటు సంబంధిత శాఖలకు పంపించారు. కార్యక్రమంలోటీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వులు ఉన్నా పట్టించుకోరా?

- మొదటిపేజీ తరువాయి

కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండగా, జోక్యం చేసుకోవద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ పంచాయతీ శ్రీకృష్ణనగర్ ప్లాట్ నెంబర్ 92 (సర్వే నంబరు 165, 166)లో ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్ భవనాన్ని ఈ నెల 22న కూల్చివేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది.

ఆదివారం నాడు కూల్చివేతలు చేపట్టరాదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ బాధితులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఉదయం 7.30 గంటలకు కూల్చివేతలు చేపట్టడం అక్రమమని పేర్కొంది. ఏ అధికారంతో ఇలా చేస్తున్నారో స్వయంగా వివరణ ఇవ్వాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశించింది. కమిషనర్ రంగనాథ్, అమీన్‌పూర్ తహసీల్దార్ ప్రత్యక్షంగా గానీ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గానీ ఈ నెల 30న హాజరు కావాలని ఆదేశాలు జారీచేసింది. అన్ని అనుమతులు పొంది, ఆస్తులు విక్రయించి, అప్పులు తెచ్చి హాస్పిటల్ కోసం ఐదంతస్తుల భవనాన్ని నిర్మించామని.. భూ ఆక్రమణ చట్టం–1905 కింద 48 గంటల నోటీసు ఇచ్చి 13 గంటల్లో భవనాన్ని కూల్చేశారని పేర్కొంటూ మహమ్మద్ రఫీ, ఎన్.వెంకట్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది.

పిటిషనర్ తరఫున జి.నరేందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 1985లో వేసిన లేఅవుట్‌లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా స్థలం కొని, అన్ని అనుమతులతో భవనం నిర్మించామని.. నాలుగు నెలల కిందే నూతన భవనంలో హాస్పిటల్ ప్రారంభించామని తెలిపారు. ఈ ఆస్తి విషయంలో జోక్యం చేసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు అమలులో ఉన్నాయన్నారు. అక్రమ నిర్మాణాలని పేర్కొంటున్న రెవెన్యూ అధికారులు సదరు భూముల్లో సర్వే చేయకుండా, హద్దులు గుర్తించకుండా కూల్చివేతలు చేపట్టినట్లు చెప్పారు. తహసీల్దార్ తప్పుడు తేదీతో నోటీసు సిద్ధం చేసి, కేవలం 48 గంటల ముందు అందజేశారని.. దానిపై వివరణ ఇచ్చినా పట్టించుకోకుండా కూల్చివేశారని వాపోయారు.

వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి పరిహారం క్లెయిం చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించింది. తహసీల్దార్ సూచన మేరకు పత్రాలేవీ పరిశీలించకుండానే హైడ్రా రంగంలోకి దిగడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. హైడ్రా ఏర్పాటు జీవోలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా హైడ్రా ఎలా ముందుకు వెళ్తుందని? అసలు ఏ అధికారంతో కూల్చివేతలు చేపడుతుందో చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు హైడ్రా కమిషనర్, తహసీల్దార్ హాజరుకావాలని పేర్కొంటూ విచారణను 30కి వాయిదా వేసింది.

# పొంగులేటి కుటుంబసభ్యుల ఇళ్లలో ఈడీ సోదాలు

- మొదటిపేజీ తరువాయి

నవీన్‌కుమార్ మధ్యవర్తిగా వ్యవహరించాడని గుర్తించారు. వాటి కొనుగోళ్లకు సంబంధించిన చెల్లింపులు క్రిప్టో కరెన్సీ, హవాలా ద్వారా జరిగినట్లు కస్టమ్స్ అధికారులు నిర్ధారించారు. దర్యాప్తులో భాగంగా చెన్నై కస్టమ్స్ అధికారులు గత జూన్‌లో కూడా పొంగులేటి ఇంట్లో సోదాలు నిర్వహించారు. సుంకం చెల్లించకుండా విదేశాల నుంచి వస్తువులను దిగుమతి చేసుకోవడం విదేశీ మారకద్రవ్య నిరోధక చట్టం (ఫెమా) కిందికి వస్తుందంటూ ఈడీ దీనిపై మరో కేసు నమోదు చేసింది. ఈ దర్యాప్తులో భాగంగానే ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. తనిఖీల సమయంలో ఖమ్మం ఎంపీ, పొంగులేటి వియ్యంకుడు రామసహాయం రఘురాంరెడ్డి జూబ్లీహిల్స్ ఇంటికి వచ్చి వెళ్లారు.

### రాజకీయ కక్షతోనే ఈడీ దాడులూ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, న్యూస్‌టుడే: రాజకీయ కక్షతోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వారి బంధువుల ఇళ్లపై ఈడీ దాడులు చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. భాజపా, భారాస పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందంలో భాగంగా ఈ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయంగా లబ్ధి పొందడానికి కాంగ్రెస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని, భయపెట్టడానికి ఈడీ, సీబీఐని వాడుకుంటున్నారని మండిపడ్డారు.ం

# రాష్ట్రంలో అధునాతన మాంస శుద్ధి కర్మాగారం

హైదరాబాద్: అంతర్జాతీయ వాణిజ్య సంస్థ లులు గ్రూపు అనుబంధ ఫెయిర్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో భారీ అధునాతన మాంస శుద్ధి కర్మాగారం ఏర్పాటు కానుంది. హైదరాబాద్ శివారు చెంగిచెర్లలోని గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్యకు చెందిన 25 ఎకరాలను ఈ సంస్థకు 33 ఏళ్లపాటు లీజు ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీనికి తాజాగా పశు సంవర్ధకశాఖ ఎన్‌వోసీ జారీ చేసింది. రూ.200 కోట్లతో లులు గ్రూపు నుంచి ప్రతిపాదనలు రావడంతో 2018 మార్చిలో రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. దాని సిఫార్సులను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాలను లీజుకిచ్చేందుకు నిర్ణయించింది. భూమి మార్కెట్ ధరలను అనుసరించి ఏడాదికి రూ.3.20 కోట్ల చొప్పున ప్రారంభంలో చెల్లించాలని, ఆ తర్వాత ప్రతి మూడేళ్లకోసారి 5% అదనంగా పెంచి ఇవ్వాలని సూచించింది.

# మా ఇళ్లు కూల్చొద్దు.. గో బ్యాక్!

- మొదటిపేజీ తరువాయి




తోపులాటలో ఆయన చొక్కా చిరిగింది. ఓ మహిళ సొమ్మసిల్లి పడిపోయింది. కాగా లంగర్‌హౌస్ మూసీ పరీవాహక ప్రాంతాల్లో కార్వాన్ కేసరి హనుమాన్ పరీవాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను గుర్తించారు. ఈ సందర్భంగా బాధితుల ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. లంగర్‌హౌజ్ రింగ్‌రోడ్డు ప్రధాన రహదారి, కేసరి హనుమాన్ ప్రదాన రహదారిని స్థానికులు దిగ్బం?ధించారు. బాధితులు సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో నిర్వాసితులకు అండగా ఉంటానని ఉదయం నుంచి రోడ్డుపై బైఠాయించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎట్టకేలకు శాంతించారు. ఈ రాత్రంతా ఫణిగిరి కాలనీ సాయిబాబా దేవాలయంలో బస చేసేందుకు ఈటల సన్నద్ధమవగా, పోలీసులు అప్రమత్తమయ్యారు. రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్‌చేసి నచ్చజెప్పడంతో ఆలయంలో కూర్చున్న ఆయన అక్కడి నుంచి ఇంటికి వెళ్లిపోయారు.

### రివర్ బెడ్ మేరకే మార్కింగ్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చైతన్యపురి డివిజన్, కొత్తపేట డివిజన్‌ల మూసీపరీవాహక ప్రాంతాల్లో శుక్రవారం కూడ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియ చేపట్టారు. ఆందోళనల నేపథ్యంలో మధ్యాహ్నం వరకు మాత్రమే మార్కింగ్, సర్వే ప్రక్రియ చేపట్టారు. అయితే చైతన్యపురి, కొత్తపేట రెండు డివిజన్‌ల పరిధిలోని వినాయకనగర్ కాలనీ, న్యూ మారుతినగర్, ఫణిగిరి కాలనీ, లక్ష్మీనర్సింహా కాలనీ, ఇందిరానగర్, గణేషపురి కాలనీ, ద్వారకాపురం, భవానీనగర్, సత్యనగర్, వెంకటసాయినగర్ కాలనీలోని పలు ఇళ్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించినట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు. ప్రస్తుతం రివర్ బెడ్ మేరకు మాత్రమే ఇళ్లకు మార్కింగ్ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. బఫర్‌జోన్‌లోని నిర్మాణాల జోలికి వెళ్లడం లేదన్నారు. శుక్రవారం సుమారు 180 ఇళ్ళకు మార్కింగ్ చేశారు. రివర్ బెడ్ పరిధిలో మరో 50, 60 ఇళ్లు మాత్రమే ఉండొచ్చని తెలుస్తోంది.

### శానిటైజర్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

చైతన్యపురి పరిధిలో అధికారులు ఇళ్లకు మార్కింగ్ చేస్తుండగా ఆందోళనకు గురైన ఓ ఇంటి యజమాని ఇంట్లో ఉన్న శానిటైజర్ ఒంటిపై పోసుకుని ఆత్మహత్యయత్నం చేశాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అతడిని అడ్డుకుని ఒంటిపై నీరు చల్లారు. ఇంటిని కూల్చివేయరని, ఎలాంటి ఆందోళన చెందొద్దని అతడిని నచ్చజెప్పారు.



# సోమశిల, నిర్మల్‌కు జాతీయ అవార్డులు

**ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా ఎంపిక... మంత్రి జూపల్లి హర్షం**

న్యూఢిల్లీ/హైదరాబాద్/నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 27: తెలంగాణలోని సోమశిల, నిర్మల్‌కు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కాయి. కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీల్లో అవార్డులు ప్రకటించగా.. 'స్పిర్చ్యువల్–వెల్‌నెస్' కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా లోని సోమశిల, 'క్రాఫ్ట్స్' కేటగిరీలో నిర్మల్ ఎంపికయ్యాయి. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులను ప్రదానం చేశారు.

నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ టాయ్స్, ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.పెంటయ్య, పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహ ఈ అవార్డులను అందుకున్నారు. సోమశిల, నిర్మల్‌కు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కడంపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో టూరిస్ట్ డెస్టినేషన్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

### అట్టహాసంగా పర్యాటక దినోత్సవం

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిధం) ఆవరణలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు. యువ టూరిజం క్లబ్స్ ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్న, యువతకు ఉపాధి కల్పనలో విశేష కృషి చేస్తున్న మహబూబ్‌నగర్, వరంగల్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు, ఆతిథ్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న రెస్టారెంట్లు, హోటళ్ల నిర్వాహకులకు మంత్రి జూపల్లి అవార్డులను ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన శివప్రియం, కాకతీయం, పేరిణి నృత్య రూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక



హైదరాబాద్, శామీర్‌పేట్, బొల్లారం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో ఒకరోజు పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11.50 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. తర్వాత మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట్‌లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవనున్నారు. అనంతరం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుని.. భారతీయ కళా మహోత్సవాన్ని ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు గౌతమ్, అనుదీప్‌లు వేర్వేరుగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.



# 'సీతారామ' పనుల్లో వేగం పెంచండి

**భూ సేకరణ, టెండర్లలో అలసత్వం వద్దు**

**ఇంజినీర్లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు**

**ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై మంత్రులు తుమ్మల, పొంగులేటితో కలిసి సమీక్ష**

హైదరాబాద్: ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పనుల్లో వేగం పెంచాలని, టెండర్ల నిర్వహణ, భూ సేకరణలో అలసత్వం వద్దని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంజినీర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. 'ఆగస్టు 15న సీఎం పంపుహౌస్‌లను ప్రారంభించారు. మిగిలిన సొరంగాలు, కాలువల నిర్మాణాలు పూర్తి చేయాలి. పనులకు సంబంధించి పరిపాలన అనుమతుల్లో జాప్యం లేకుండా చూడాలి. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. సీఎం ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత గడువులోపు ప్రాజెక్టు పూర్తి చేయాలి' అని ఉత్తమ్ సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. యాతాలకుంట సొరంగం పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే తమ చిరకాల స్వప్నమని తెలిపారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. టెండర్లలో సాంకేతిక అంశాలకు సంబంధించి ఇంజినీర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. సమావేశంలో నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్ పాల్గొన్నారు.

# 'మేడిగడ్డ'లో మరో కీలక మలుపు

**కంప్లీషన్ సర్టిఫికెట్‌ను వెనక్కివ్వాలని ఎల్‌అండ్‌టీకి ఎస్‌ఈ లేఖ**

**దాన్ని రద్దు చేశామంటూ అందులో వెల్లడి**



హైదరాబాద్: పని పూర్తయినట్లు తామిచ్చిన ధ్రువపత్రాన్ని (కంప్లీషన్ సర్టిఫికెట్) రద్దు చేశామని, సంబంధిత అసలు ప్రతి(ఒరిజినల్ సర్టిఫికెట్)ని వెనక్కు ఇవ్వాలని మేడిగడ్డ నిర్మాణ సంస్థను నీటిపారుదల శాఖ కోరింది. ఈ మేరకు ఎల్‌అండ్‌టీ జనరల్ మేనేజర్‌కు, ఎల్‌అండ్‌టీ–పీఈఎస్ జాయింట్ వెంచర్ ప్రాజెక్టు మేనేజర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు రామగుండం సర్కిల్ ఎస్‌ఈ కరుణాకర్ లేఖ రాశారు. మొదట పనిపూర్తి చేసినట్లు ధ్రువపత్రం ఇవ్వడం, పని పూర్తికాకుండానే ఇచ్చినందున అది చట్ట విరుద్ధమని తేల్చడం, తర్వాత దాన్ని రద్దు చేయడం నీటి పారుదల శాఖలో అరుదైన సంఘటనగా సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగడంపై దర్యాప్తు చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్... "బ్యారేజీ దిగువన సీసీ బ్లాకులు, వియరింగ్‌కోట్‌లు దెబ్బతిన్నాయి. ఒప్పందం ప్రకారం చేయాల్సిన పనులింకా ఉన్నా... పట్టించుకోకుండా పని పూర్తయినట్లు నిర్మాణ సంస్థకు కంప్లీషన్ సర్టిఫికెట్ ఇచ్చారు. దీనికి బాధ్యులైన ఈఈ, ఎస్‌ఈలపైనా, నిర్మాణ సంస్థపైనా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి" అని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో కంప్లీషన్ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ, మిగిలిన పనులను నిర్మాణ సంస్థతోనే పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాలని ఈఎన్సీ(జనరల్)కి... నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. అవి... ఈఎన్సీ నుంచి కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్‌కు, తర్వాత నిర్మాణ సంస్థతో ఒప్పంద అథారిటీ అయిన ఎస్‌ఈకి వెళ్లాయి. దాంతో సంబంధిత సర్టిఫికెట్‌ను రద్దు చేస్తున్నట్లు ఎల్‌అండ్‌టీ జనరల్ మేనేజర్ సురేష్‌కుమార్‌కు రామగుండం సర్కిల్ ఎస్‌ఈ లేఖ రాశారు. పని పూర్తవకుండానే మేడిగడ్డ ఈఈ సర్టిఫికెట్ ఇచ్చారని, దానిపై ఎస్‌ఈ కౌంటర్ సైన్ చేశారని, ఈ కారణంగానే రద్దు చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి చెన్నైలో ద్రవిడ కజకం కార్యాలయం సందర్శన

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్ తదితరులతో కలిసి చెన్నైలోని ద్రవిడ కజకం (డీకే) కార్యాలయాన్ని సందర్శించారు.

బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గనిర్దేశనం,వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సూచన మేరకు పార్టీకి చెందిన బీసీ నాయకులతో కూడిన 40మంది ప్రతినిధుల బృందం తమిళనాడులో వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక,రాజకీయ స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు గాను గురువారం చెన్నై వెళ్లిన విషయం తెలిసిందే. ఈ బృందం గురువారం తమిళనాడు ప్రభుత్వ బీసీ,ఎంబీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి విజయ్ రాజా కుమార్, కమిషనర్ వెంకటేష్ తదితర ఉన్నతాధికారులతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించింది. అలాగే,ఈ బృందం శుక్రవారం ఉదయం తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్,బీసీ సంఘాలకు చెందిన పలువురు నాయకులతో సమావేశమై చర్చలు జరిపింది. కాగా, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, మధుసూదనాచారి, మాజీ మంత్రులు కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మధుకర్ తదితర ప్రముఖులు శుక్రవారం సాయంత్రం ద్రవిడ కజకం కార్యాలయాన్ని సందర్శించి ద్రావిడ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన వీరమణితో సమావేశమయ్యారు. ద్రావిడ ఉద్యమం పుట్టుక,దాని పూర్వాపరాలు, తదనంతర పరిణామాలు, వెనుకబడిన కులాల సమున్నతికి దోహదపడిన అంశాల గురించి బీఆర్ఎస్ నాయకులు డీకే అధ్యక్షులు వీరమణిని అడిగి తెలుసుకున్నారు. ద్రావిడ ఉద్యమానికి మూల పురుషుడు స్వర్గీయ పెరియార్ రామస్వామి నాయకర్ ఫోటోలు,ఆయన ఉపయోగించిన వస్తువుల ప్రదర్శనను బీఆర్ఎస్ నాయకులు ఆసక్తి తిలకించారు, ఉద్యమచరిత్రను డీకే అధ్యక్షులు వీరమణి బీసీ ప్రముఖులకు వివరించారు. ఈ సందర్భంగా పెరియార్ రామస్వామి నాయకర్ విగ్రహం వద్ద బీసీ ప్రముఖులు ఫోటోలు దిగారు. చెన్నై పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు గురువారం వీరనారి చిట్యాల ఐలమ్మ, శుక్రవారం త్యాగధనులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతుల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.





## మన్సూరాబాద్ రోడ్లన్నీ డ్రైయినేజీ మురుగు నీటితో రావడం పట్ల అధికారుల పై ఆగ్రహం

ఎల్బీనగర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఏ కాలనీ రోడ్లు చూసిన, ఏ బస్తీ రోడ్లు చూసిన డ్రైనేజీ మురుగునీటితో రోడ్లన్నీ దర్శనమిస్తున్నాయని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జలమండలి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శైలజపురి కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు స్థానికంగా పొంగిపొర్లుతున్న డ్రైయినేజీ వ్యవస్థను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జలమండలి శాఖ గచ్చిబౌలి, చార్మినార్, ఖైరతాబాద్ ప్రాంతాలకు మాత్రమే డ్రైయినేజీ వ్యవస్థ పునరుద్ధరణకు, నూతన డ్రైయినేజీ లైన్ల ప్రతిపాదనలకు నిధులు కేటాయిస్తున్నారని ఎల్బీనగర్ ప్రాంతాన్ని ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఎల్బీనగర్ ప్రాంత ప్రజలు కూడా అన్ని రకాల టాక్స్ లు కట్టి కూడా సమస్యలతో సతమతమవుతున్నారని సమస్యలను పరిష్కరించమని కోరితే నిధులు లేవని సంబంధిత అధికారులు సాకులు చెబుతున్నారని తెలిపారు. వెంటనే జలమండలి అధికారులు డ్రైయినేజీ వ్యవస్థ సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకెళ్లాలని కోరారు. ఎన్ క్లేవ్ కాలనీలో రోడ్డుకు అడ్డంగా ఉన్న స్పీడ్ బ్రేకర్ ను, గ్రానైట్ కడీనీ దగ్గరుండి ప్రమాదాలు జరగకుండా సిబ్బందితో తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. కాలనీ వాసులు తమ ఇష్టానుసారంగా వారివారి ఇంటి ముందర రోడ్లకు ఆనుకొని పెద్దపెద్ద ఇనుప రాడ్లను, గ్రానైట్ కడీలను, స్పీడ్ బ్రేకర్లను పెట్టి ప్రజలకు పలు రకాల ప్రమాదాలు కలిగించే విధంగా మూర?ంగా ప్రవర్తిస్తున్నారని ఇవి పెట్టకుండా తమ బాధ్యతగా కాలనీ సంక్షేమ సభ్యులు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు ప్రదీప్ కుమార్, రామారావు, కాలనీ మహిళలు మరియు బిజెపి నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్ సాయిరాం గౌడ్ నాంపల్లి మహేందర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద చదువుల తల్లి ఎంబీబీఎస్ విద్యార్థిని కీర్తనకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం

### మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే బండారు

### ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే నీ అభినందించిన జిల్లా కలెక్టర్, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిలుకానగర్ డివిజన్ కి చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ట కీర్తన కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్ బి నగర్ లో ఎంబీబీఎస్ 2 వ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/- రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా నిరుపేద బిడ్డల చదువులకు తాను అండగా ఉంటూ ఆర్థిక సహాయాన్ని ఎల్లప్పుడూ అందజేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి బాపూజీకి నివాళి



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు. బీసీల సంక్షేమం, సముద్ధరణకు తమిళనాడులో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలను అధ్యయనం చేసేందుకు చెన్నైలో పర్యటిస్తున్న భారత రాష్ట్ర సమితికి చెందిన బీసీ నాయకుల బృందం శుక్రవారం దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ సమాజానికి,బడుగు బలహీన వర్గాలకు బాపూజీ చేసిన సేవల్ని,త్యాగాలను స్మరించుకున్నారు. ఎంపీ రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్,మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్,మండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్,బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్, శుభప్రద పటేల్, కిశోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,డాక్టర్ చెరుకు సుధాకర్,దూదిమెట్ల బాలరాజ్ యాదవ్,రవీందర్ సింగ్,తుల ఉమ,వొడపల్లి మాధవ్,ఆలకుంట హరి తదితర ప్రముఖులతో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు. అదేవిధంగా తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్,ఆ రాష్ట్రానికి చెందిన పలువురు బీసీ ప్రముఖులతో సమావేశమై అక్కడ అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి చర్చించారు.

## రామంతాపూర్ డివిజన్లో టీ స్టాల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించిన ఎంపి డీకే అరుణతో కార్పొరేటర్ బండారు శ్రీవాణి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ లో హైదరాబాది టీ స్టాల్ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబ్ నగర్ బిజెపి పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ గారు విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణదాసు,తాళ్ల బాలకృష్ణ గౌడ్,తాళ్లమంగ, అంబటి భాగ్యలక్ష్మి,అరుణ,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాణిక్యం,తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్,ముత్యం, జట్ట సాయి ధీరజ్,డివిజన్ నాయకులు కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ

### జయంతి సందర్భంగా నివాళులర్పించిన బోడుప్పల్ మేయర్ అజయ్

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 27 బోడుప్పల్ : స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి ఎనలేని సేవలు అందించిన కొండ లక్ష్మణ్ బాపూజీ కన్నా కళలను మనం నెరవేర్చుకుందాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి, కమీషనర్,కార్పొరేటర్లు మరియు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## మేయర్ అజయ్ అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం

### 30 కోట్ల 55 లక్షల పనులకు ఏకగ్రీవ తీర్మానం.

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 27 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సాధారణ సర్వసభ్య సమావేశం నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో 30 కోట్ల 55 లక్షల అభివృద్ధి పనులకు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు,కో ఆప్షన్స్ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.



## ఆవిష్కార్ స్కూల్‌కి అరుదైన గుర్తింపు

కూకట్ పల్లి : సెప్టెంబర్ 27(వాయిస్ టుడే) నాణ్యమైన విద్యా భోధనలు అందిస్తున్న నిజాంపేట ఆవిష్కార్ పాఠశాలకు అరుదైన గుర్తింపు దక్కింది.శుక్రవారం హైదరాబాద్‌లో ది ట్రైడెంట్ ఈవెంట్ లో జరిగిన ప్రతిష్టాత్మక ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా విద్యావేత్తల సదస్సులో హైదర్ నగర్ నిజాం పేట్ %శ% రోడ్ లోని ఆవిష్కార్ బిఎంఎస్ 'ది డైనమిక్ స్కూల్స్'లో విద్యా నైపుణ్యం వినూత్న బోధన పట్ల ఎడ్యుకేషన్ న్యూస్ నెట్‌వర్క్ 'ఈఎన్ఎన్'ఎడ్యుకేషన్ టుడే ఈ అవార్డు ఆవిష్కారు విద్య సంస్థకు దక్కింది.ఈ సంధర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యావిధానం నిబద్ధతకు ఈ అవార్డు అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యానైపుణ్యం వినూత్న బోధన ను గొప్పగా చేస్తూ మొత్తం సిబ్బందియొక్క అంకితభావాన్ని ప్రతిబింబిచేలా,ఈ విజయాన్ని సాధ్యం చేసినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉప్పరిగూడ కో-ఆపరేటివ్ బ్యాంక్ 63వ సర్వసభ సమావేశం

**గత ప్రభుత్వంలో రైతులకు అన్యాయం**

**కాంగ్రెస్ ప్రభుత్వం మాట ప్రకారం రుణమాఫీ చేసింది**

**త్వరలో మిగతా రైతులకు పూర్తి చేస్తాం**

**పిఎసిఎస్ చైర్మన్ ఏదుల పాండురంగ రెడ్డి**




ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్27 (వాయిస్ టుడే) మండల పరిధి, శేరిగూడలోని ఉప్పరిగూడ కో-ఆపరేటివ్ బ్యాంక్ సర్వసభా సమావేశం నిర్వహించారు. శుక్రవారం పీఏసీఎస్ బ్యాంక్ సర్వసభ సమావేశం చైర్మన్ ఏదుల పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని, బ్యాంక్ అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో రైతులు రుణమాఫీ పై అధికారులను నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు దప్పాలుగా రుణమాఫీ చేయడం జరిగిందని, అయితే కొంతమంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో ఆగ్రహానికి లోనయ్యారు.

పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ ఏదుల పాండురంగ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేసిందని గుర్తు చేశారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని కొంతమంది వరకే 25 వేల వరకే రుణమాఫీ చేయడం జరిగిందని, మిగతా రైతులను మభ్యపెట్టి రుణమాఫీ చేయకుండా దాటవేశారని ఆయన తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడు దప్పాలుగా రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కొంతమంది రైతులకు కొన్ని చిన్న చిన్న కారణాలవల్ల రుణమాఫీ జరగలేదనేది వాస్తవమని అర్హులైన రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. మేము మా కార్యవర్గ సభ్యులతో కలిసి అధికారుల వద్దనున్న రైతుల వివరాలను సేకరించి ఎమ్మెల్యేను, వ్యవసాయ శాఖ పై అధికారులను సంప్రదించి రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపుతామని ఆయన రైతులకు తెలియజేశారు. రైతులు ప్రభుత్వం పట్ల నమ్మకం ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ చేయడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరికైతే రుణమాఫీ కాలేదో వారు కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులను కలిసి, సరైన పత్రాలు అందజేయాలని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహాలకు పోవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని, సమస్య పరిష్కారానికి మేము ఎప్పుడు ముందుంటామని పిఎసిఎస్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి సీఈవో బోస్పల్లి గణేష్, డైరెక్టర్లు టేకుల సుదర్శన్ రెడ్డి, క్యామ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 28 సెప్టెంబరు 2024



## బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్27 (వాయిస్ టుడే) ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తొలిదశ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, కమిషనర్ బాలకృష్ణ. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కాలనీల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారం చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-ఉప్పల్ నియోజకవర్గం లోని ఆయా కాలనీలలో ఏలాంటీ సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారం చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం కాప్రా డివిజన్ మెహెర్ బాబా కాలనీ లో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి గారితో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. వాటర్ వర్క్ వాళ్ళతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇ రోహిత్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ఇంద్రయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## హనీప్ టెక్స్టైల్స్ ప్రారంభం

జూబ్లీహిల్స్ 27 సెప్టెంబర్ (వాయిస్ టుడే ) రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లోని నూతన హనీప్ టెక్స్టైల్స్ ప్రారంభం ఈ కార్యక్రమంలో శ్రీరాంనగర్ అధ్యక్షుడు సయ్యద్ ఉమర్ ఎంఐఎం నాయకుడు సులేమాన్ అహ్మద్. ..క్లాత్ స్టోర్ యజమాని హనీప్ వచ్చిన వాళ్లకి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. .



## భరత్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొండకింది పుష్పారెడ్డి ప్రమాణ స్వీకారం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొండకింది పుష్పా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. పట్టణ మాజీ శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నేత గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, గోపిశెట్టి రాఘవేందర్, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సాదు ప్రతాపరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ యూవ నేత శ్రీకాంత్ పటేల్, పుల్లి శివ గౌడ్, మధుమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, సత్యపాల్ రెడ్డి, పులి యాదగిరి గౌడ్, రాజు ముదిరాజ్, సూరజ్ తివారి, రాజేందర్, అశోక్, కిట్టు, అస్లాం, అరుణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి డివిజన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌కు విన్నపం

### పీఏసీ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను చేపట్ట వలసిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను చేపట్టవలసిన అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని తెలిపారు. అదేవిధంగా మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని, శ్రీదేవి థియేటర్ నుండి అమిన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని, పాపిరెడ్డి కాలనీ నుండి జోనల్ కార్యలయంకు కలిపే లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, గంగారాం హనుమాన్ దేవాలయం ప్రధాన రహాదారి నుండి అపర్ణ వరకు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభంయ్యేలా చూడలాని, ప్రజఅవసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని,కూడలి ల సుందరి కరణ చేపట్టాలని, గుర్రపు డెక్క ను వెంటనే తొలగించాలని, చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, స్మశాన వాటికల ను అభివృద్ధి చేయాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటికలను త్వరితగతిన పూర్తి చేయాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. వర్షాల వలన దెబ్బతిన్న రోడ్ల ను వెంటనే పునరుద్ధరించాలని,కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరాం మరియు మట్టి కుప్పలను వెంటనే తొలగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పై అంశాలపై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి నిర్మాణ పనులు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమీషనర్ కు వివతి

### పీఏసీ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిన పనులు పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్ల ను వెంటనే పునరుద్ధరించేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ దృష్టికి తీసుకుకెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరీకరణ, పార్క్ లు, స్మశాన వాటికలను అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. .ఉషా ముళ్ళపూడి కమాన్ నుండి ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాల స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని, మరియు ప్రగతి నగర్ నుండి జేఎన్టీయు వరకు ఫ్లై ఓవర్ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుందని, విధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ విషయంపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి నవజీవన్ నగర్ పార్క్ స్థలాన్ని రక్షించాలి

### సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలో నవజీవన్ నగర్ లో దాదాపు రూ.7 కోట్ల విలువ గల జీహెచ్ఎంసీ పార్కును కాజేసేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆరోపించింది. డివిజన్ పరిధిలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలోని 69వ సర్వేనెంబర్ ప్రకారం 11 గుంటల ప్రభుత్వ భూమిలో గతంలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అధికారులు ఇక్కడ సుమారు 10 వందల మందికి పైగా కుటుంబాలు నివసిస్తూ ఉండడంతో వారికి ఉపయోగపడే విధంగా ఈ పార్కును జీహెచ్ఎంసీ అధికారులు కెటాయించినటు తెలిపారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ఈ పార్క్ ను కబ్జాదారుల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదే విధంగా ఈ పార్క్ లో మౌలిక సదుపాయాలు మరియు మొక్కలు, గార్డెన్ లను పెంచాలని అన్నారు . ప్రభుత్వ భూములను కాపాడుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలానగర్ శాఖ కార్యదర్శి పి. శంకర్, సభ్యులు జి. జగన్, జి. సుగుణ లు పాల్గొన్నారు.

## నేడు నాంపల్లి క్రిమినల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్



హైదరాబాద్, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (సేషన్స్ డివిజన్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28, శనివారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ చైర్మన్, న్యాయమూర్తి, సురేష్, సెక్రటరీ ఒక తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో కాంపౌండ్ టేబుల్ మినల్ కేసులో క్రిమినల్ కేసులు, పెట్టి కేసులు ట్రాఫిక్ చలాన్ కేసులు, ఈ-పెట్టి కేసులు పరిష్కరించబడుతాయని వారు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు అప్పీల్ ఉండదని తెలిపారు. కావున కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బాపూజీ జయంతి వేడుకలు

### బాపూజీకి నివాళులర్పించిన కలెక్టర్ శశాంక

రంగారెడ్డిజిల్లా/ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్27 (వాయిస్ టుడే) స్వరాష్ట్రం కోసం తన పదవులను సైతం త్యజించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సహకార చట్టంలో అనేక మార్పులను తీసుకువచ్చి సహకార సంఘాల ద్వారా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని, స్వరాష్ట్రంగా తెలంగాణ వచ్చేవరకు తాను ఎలాంటి పదవులను చేపట్టబోనని ప్రతిజ్ఞ చేశారని, 90 సంవత్సరాల వయసులోను సైతం ఆయన ఎలాంటి భయం లేకుండా రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 109వ జయంతిలో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. నివాళులర్పిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను నేటి యువతి, యువకులకు అందరికి తెలియాలన్నారు. నేటి యువతకు ఆయన పోరాటలు, త్యాగాలను సైతం తెలుకోవడంలో ప్రాధాన్యత చూపాలన్నారు. త్యాగాలకు మరో పేరైన కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి అందరికీ తెలియజేయడంతోపాటు ఆనాడు పోరాటాలు చేసిన ఉద్యమకారుల గురించి కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఏఓ సునీల్ నాతాని, బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డి.కేషురాం, తెలంగాణ రాష్ట్ర బిసి ఫ్రెంట్ చైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్, బిసి ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ప్రథమ పౌరుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లును సన్మానించిన భువనగిరి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరిలో గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు భువనగిరి ప్రథమ పౌరుడు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు, వారి సిబ్బంది పారిశుభ్రత పాత్రను పోషించడం ఎంతో ఘనసీయమైందని, భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం అన్నారు. గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం ఆధ్వర్యంలో శుక్రవారంరోజు భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లుని,బోనగిరి మున్సిపల్ కమిషనర్ ను, కలిసి సంయుక్తంగా వారిని సన్మానించి మెమొంటోని అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు మాట్లాడుతూ నవరాత్రులలో భువనగిరి పట్టణమంతా పరిశుభ్రం చేసి గణేష్ మండపాల వద్ద ప్రతిరోజు శుభ్రపరుస్తూ భువనగిరి పట్టణమంతా రోడ్ల పైన, పెద్ద చెరువు వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లు నిర్వహించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను కొమ్మలను తొలగించి భువనగిరి పట్టణ ప్రజలంతా సంతోషంగా నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఏర్పాట్లను నిర్వహించిన, మున్సిపల్ ప్రథమ పౌరుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లుకు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు కి అదేవిధంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్, జవాన్లు వారందరినీ సన్మానించి గణేష్ ఉత్సవ సమితి నుండి ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవరాత్రుల సమయాల్లో తమ సిబ్బంది అహర్నిశలు కష్టపడి, మా కమిషనర్ ఆదేశాల మేరకు పరిశుభ్రత కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టి విజయవంతం చేసినందులకు మా అధికారులకు, సిబ్బందికి, అందుకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, పట్టణ ప్రజలకు, పోలీస్ అధికారులకు, ఇతర అతర శాఖల అధికారులకు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సలహాదారులు దేవరకొండ నరసింహ చారి,ఉపాధ్యక్షులు నామోజు రాజు, తాడూరి రాజ్ కుమార్, కానుకంటి ప్రేమ్ ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కృష్ణ చారి, కోశాధికారి కోకల రవీందర్, కానుకుంట్ల రమేష్ కోటి,కాలియా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను కలిసిన విజయ్ రెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ సెప్టెంబర్ 27 : ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను రేవంత్ రెడ్డి టీమ్ అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి శుక్రవారం సాయంత్రం వేములవాడలో కలిసి పలు విషయాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, అల్లం సాయి, శ్రీనివాస్ తదితరులు ఆది శ్రీనివాస్ ను కలిశారు.

## వీర్నపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




వాయిస్ టుడే ప్రతినిధి వీర్నపల్లి సెప్టెంబర్ 27: వీర్నపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్ ను డైరెక్టర్లు పని నర్సింగం జోగుల మంజుల కాంతయ్య బండ లింగంపల్లి జంగా శ్రీకాంత్ రెడ్డిలను ఎల్లారెడ్డిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ బాయి శుక్రవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి నాయకులు బండారి బాల్ రెడ్డి రోడ్డ రామచంద్రం, సిరిపురం మహేందర్, పని శివరామకృష్ణ తదితరులు పాల్గొని శాలువాలు కప్పి సన్మానించారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### కలెక్టరేట్లో ఘనంగా జయంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 27: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐ .డి. ఓ.సి. లో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ మరియు అధికారులు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 27: స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ వీరుడు, మాజీ మంత్రివర్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాపల్లి దేవాంతం, ప్రధాన కార్యదర్శి వనం రమేష్, ఉపాధ్యక్షులు గోష్కే దేవదాస్, శ్రీరాం సుదర్శన్, కోశాధికారి వనం బాలరాజు, నాయకులు వనం ఎల్లయ్య, గుల్లపల్లి మహేష్ , గాజుల దేవదాస్, ఆడెపు గంగారం, సత్యనారాయణ, రంగయ్య, శ్రీకాంత్, భాస్కర్, వేణు, నరసింహులు, మహేష్ విఠల్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 27: బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దూస మధు తల్లి దూస గౌరవ్వ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసు కొని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానభూతి తెలిపారు.

అనంతరం ఇదే గ్రామానికి చెందిన దాసరి బాబు మస్కట్ లో గుండెపోటు తో మరణించగా, అతని మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లి అకాల మరణం చెందడం తీవ్రంగా కలచి వేసింది అని, అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ మండల కో–ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్జూ,మండల బిఆర్ఎస్ నాయకులు గుంటి శంకర్, బిసి సెల్ నాయకులు గురిజాల కోటి, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, బోయిని రాజు, ప్రభాకర్, నల్లగొండ అనిల్ కుమార్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

### పవర్ లూమ్స్ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు దూస జనార్దన్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో దూస జనార్దన్ ఆద్వర్యం లో పద్మశాలి కులస్తులు కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో పాటు పద్మశాలి కులస్తులను ఘనంగా సన్మానించారు. అనంతరం జనార్దన్ మాట్లాడుతూ దేశం, తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ గొప్ప పోరాట యోధుడన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం, తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన మహానీయిలన్నారు. లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి మలి దశ తెలంగాణ సాధన పోరాటం లో ఇమిడి ఉందన్నారు. ఒక వైపు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటునే. చాకలి ఐలమ్మ పలువురు ఉద్యమ కారులకు న్యాయవాదిగా సేవలందించారు. లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని పిలుపు నిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి యూనివర్సిటీలకు కొండ లక్ష్మణ్ బాపూ పేరు పెట్టడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి బిళ్ళ రమేష్,కోశాధికారి శ్రీపతి రవీందర్,ప్రధాన కార్యదర్శి రవీందర్ ,డైరెక్టర్లు శ్రీపతి జనార్దన్,బిళ్ళ వెంకటస్వామి,బీమనాతుని శ్రీనివాస్,వాసల శ్రీనివాస్,పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు బిళ్ళ మల్లేశం,ప్రధాన కార్యదర్శి మ్యాన కరుణాకర్ ,బీమనాతుని రాం చందర్,బిళ్ళ కమలాకర్,సిరిపురం పవన్,అడేపు శ్రీనివాస్, దూస కిషోర్ తదితరులు ఉన్నారు.



## అమృత్ పథకంలో వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అమృత్ పథకం ద్వారా నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచటం కోసం నూతన ట్యాంక్ ల నిర్మాణాలకు,పైప్ లను ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద,ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజ్ ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఆలేరు వాగు కు నీళ్ళు వస్తున్న నేపథ్యంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి పుదీనా దండ వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు,రాజకీయ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదగిరిగుట్ట పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జె వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సమాజాన్ని చికట్లో నుండి వెలుగులోకి తెచ్చే ఉపాధ్యాయులను సన్మానించడం నాకు నిజంగా అదృష్టంగా ఉందన్నారు.కరిగే కొవ్వత్తులాగా ఉపాధ్యాయిలు తమ విజ్ఞానాన్ని పంచి సమాజానికి వెలుగులు అందిస్తున్నారని .నేటి విధ్యా విదానంలో విద్యార్థులకు మీలాంటి ఉపాద్యాయిలు మార్గదర్శనం ఎంతో అవసరమన్నారు.తల్లి తండ్రిల తర్వాత అంతటి గౌరవం సమాజం ఉపాద్యాయులకు ఇచ్చింది.తలరాతలు రాసేది బ్రహ్మ అయితే మ ఒడి రాతలు రాయించి భవిష్యత్ కి బంగారు బాటలు వేసేది ఉపాద్యాయులన్నారు.



## నవాబ్ పేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి నీటిని వదిలిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి శుక్రవారం రోజు సాయంత్రం గుండాల మండలానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీటిని వదిలారు.ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువుకు మల్లన్న సాగర్ నుండి నీరు రాగ కింద ఉన్న ఆలేరు పెద్ద వాగు వరకు నీరు చెరగా, శుక్రవారంరోజు నవాబ్ పేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి నీటిని వదిలారు. అనంతరం గుండాల మండలానికి వెళ్లే కెనాల్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి రైతుల కోసం గుండాల మండలాన్నీ సస్యశ్యామం చేయాలని తెలిపారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకి,ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన ఏ ఏం సి చైర్మన్ బోయిని ఏల్లేష్ యాదవ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 27: బోయినపల్లి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు ఎండి బాబు ,నేరేటి ప్రదీప్ ,గుడి శేఖర్ రెడ్డి ,మెరుపుల మహేష్, రోమాల అజయ్, గంగిపల్లి లచ్చయ్య ,బాలగోని వెంకటేష్, జక్కని సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

### జడ్పీ డిప్యూటీ సీఈవో మచ్చ గీత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 27: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శమని జెడ్పి డిప్యూటీ సీఈవో మచ్చ గీత కొనియాడారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్తు కార్యాలయం లో ఎంపీడీవో జయాశీల ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి%ో% నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం, తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ గొప్ప పోరాట యోధుడన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం, తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన మహానీయిలన్నారు. లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి మలి దశ తెలంగాణ సాధన పోరాటం లో ఇమిడి ఉందన్నారు. ఒక వైపు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటునే. చాకలి ఐలమ్మ పలువురు ఉద్యమ కారులకు న్యాయవాదిగా సేవలందించారు. లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో జయశీల, సూపరింటెంట్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, టైపిస్ట్ వంశీకృష్ణ,తదితరులు ఉన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు

### తెలంగాణ మహిళల ఆత్మాభిమానానికి, ఆత్మగౌరవానికి తెగువకు ప్రతిరూపం చాకలి ఐలమ్మ

జమ్మికుంట సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో స్థానిక DCMS కాంప్లెక్స్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ, ఆందోళన చివరి శ్వాస వరకు స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తపించిన తెలంగాణ ఉద్యమ దిక్సూచి మాజీ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109వ జయంతి సందర్భంగా సామాజిక తెలంగాణ కోసం అందరం కృషి చేయాలని కోరారు. మూడు తరాల ఉద్యమ నేత పోరాటాలనే ఉగ్గుపాలుగా జీవించిన వ్యక్తి బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సలీం, సంపత్, రంజిత్, కుమార్ ,లింగయ్య ,రాజు మురళి మహేందర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బంది

### జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు

జమ్మికుంట సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం పూర్తిగా వైఫల్యం చెందింది అని బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ లు తీవ్రంగా ఆరోపించారు. శుక్రవారం రోజు జమ్మికుంట పట్టణంలోని 26 వ వార్డులో బిజెపి శ్రేణులు పర్యటించి అక్కడున్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వర్షం పడితే చాలు కాలనీలోని అనేక ఇందులో వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వార్డులోని కల్లూరి సదానందం అనే వ్యక్తి ఇల్లు వర్షం నీటితో కూలిపోయే ప్రమాదం ఏర్పడిందని, కానీ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఇంత పెద్ద సమస్యను చూసి చూడనట్టు వివరించడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. వార్డు ప్రజలకు మద్దతుగా బిజెపి నాయకులు ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మొర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పల్లపు రవి, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, బూరుగుపల్లి రామ్, ఉడుగుల మహేందర్, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, కన్నెబోయిన బద్రి, మురికి మహేష్, కేశ స్వరూప, దిండిగాల రాజశేఖర్, వడ్లపల్లి శ్రీనివాస్, గండ్ర సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగానికి ప్రతీక... ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 27(వాయిస్ టుడే)తెలంగాణ ఉద్యమకారుడు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులు ,అణగారిన వర్గాలకు భీష్మ పితామహుడు, బలహీన వర్గాల ఆశా జ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ అని , త్యాగానికి నిజమైన ప్రతీకగా బాపూజీ నిలిచారని, ఆయన చూపిన మార్గం ఆదర్శనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు . శుక్రవారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన తొలి తరం ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా పక్షాన ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్టు చెప్పారు. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి హైదరాబాద్ సంస్థానపు పోరాట ఉధృత స్వభావాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన ఉద్యమ కెరటం కొండా లక్ష్మణ్ బాపూజి అని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులు , గైర్ ముల్కి ఉద్యమంలో గర్జించిన ఏకైక తెలంగాణ వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం లాంటిదన్నారు. ఇట్టి కార్యక్రమంలో , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, దండు కొమరయ్య, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, అడి చర్ల రాజు, గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం.

### కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ సెప్టెంబర్ 27(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని.. వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు బడుగు, బలహీన వర్గాల కోసం బాపూజీ చేసిన కృషి మరువలేనిదని.. మనమంతా వారు చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## ఫ్రెండ్లీ పోలిస్‌కు నిదర్శనం హుజూరాబాద్ పోలిస్

### మానవత్వం చాటుకున్న హుజూరాబాద్ ఏ సి పి శ్రీనివాస్ జీ

హుజూరాబాద్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): సమాజంలో మానవ విలువలు తగ్గి, మనుషులు మానవత్వం కోల్పోతున్న సమయంలో ఓ నిరుపేద కుటుంబంలో ఆ కుటుంబ(పెద్ద) పోషకుడు మరణిస్తే మేమున్నామంటూ హుజురాబాద్ పోలీసులు ముందుకు వచ్చి తమ పెద్దమనస్సును చూపడం పట్ల స్థానిక ప్రజలంతా శభాష్ పోలీసు అంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో ఓ నిరుపేద మృతి చెందితే ఇంటి ఓనరు చీదరించుకోవడంతో నెలకొన్న హృదయ విదారక ఘటన విషయం విధితమే!. ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోట లక్ష్మణ్ మంగళవారం అనారోగ్యంతో మరణిస్తే గ్రామస్తులంతా కలిసి దహన సంస్కారాలు నిర్వహించారు. హుజురాబాద్ పోలీసులు కూడా మేమున్నాం అంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం ఏసీపీ శ్రీనివాస్ జీ ఆద్వర్యంలో లక్ష్మణ్ కుటుంబానికి నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ లక్ష్మణ్ ఘటన తమను చాలా బాధకు గురి చేసిందని అన్నారు. లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటామని వారి పిల్లల చదువుకు పోలీసుల తరఫున సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపుజీ జయంతి వేడుకలు



కరీంనగర్ సెప్టెంబర్ 27(వాయిస్ టుడే)కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఎ.ఆర్.) అనోక్ జై కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించిన వారిలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్) , శ్రీధర్ రెడ్డి(సంక్షేమం)లతో పాటు మినిస్టరియల్ సూపరిండెంట్లు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది వున్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



వాయిస్ టుడే ఇబ్రహీంపట్నం ప్రతినిధి సెప్టెంబర్ 27: కోరుట్ల నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షా కొండ గ్రామంలో పోరాట వీరుడు భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం భగత్ సింగ్ స్వాతంత్రం కొరకు తన ప్రాణాలు కూడా లెక్కచేయకుండా భారత దేశ విముక్తి కొరకు బ్రిటిష్ వారితో అతి చిన్న వయసులోనే పోరాటం చేసి తన ప్రాణాలను భరతభూమి కొరకు అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలోని గ్రామ బిఆర్ఎస్ నాయకులు దోమకొండ రాజన్న. తుకారం వేమూరి సత్యనారాయణ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఎన్నిక

### వివేకానంద యూత్ అధ్యక్షుడిగా బైరి రాంబాబు



భీమదేవరపల్లి, వాయిస్ టుడే సెప్టెంబర్ 27: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బైరి రాంబాబు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు ఉడుత శ్రీనాథ్, పిల్లల శ్రీధర్, గుడికందుల శ్రీకాంత్ దూలం జగన్, బైరి సదానందం, గణబోయిన విజయ్, పెట్టెం యుగేందర్ పోతుగంటి రాకేష్, సకినాల రమేష్, బసవరాజు రమేష్, జక్కుల నాగరాజు కలిసి అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బైరి రాంబాబు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు కమిటీ తరపున జాగ్రత్తలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 12 సంవత్సరాలుగా దిగ్విజయంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలకు దాతలు సహకరించాలని కోరారు.

## అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీని బలోపేతం చెయ్యండి

**అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సంఘాల నాయకులకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికుల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలుపు**



హుజూరాబాద్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికులు అందరము కలిసి మన యొక్క సమస్యల పరిష్కారం కొరకు ఒకటై ముందుకు నడినట్లైతే మన సమస్యలు పరిష్కారం కావడానికి చాలా మంచి అవకాశం అని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికుల తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అందరు ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన నాలుగు డిఏలు 51 శాతం ఫిట్మెంట్ అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి లకు విజ్ఞప్తి చేశారు. కొన్ని సంవత్సరాలుగా మెడికల్ బిల్, సలండర్ లీవులు, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన గ్రాజువేట్ బిల్లు ఇలాంటి అన్ని రకాల ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరైనట్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వానికి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కేంద్రాలలో తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గెజిటెడ్ టీచర్స్ పెన్షనర్స్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీలను బలోపేతం చేసినట్లయితే ఇలాంటి అన్ని సమస్యలు ప్రభుత్వం ద్వారా పరిష్కారం కావడానికి ఇదే మంచి అవకాశం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ మంత్రులు వెంటనే అతి అవసర సమావేశం జరుపుకొని ఉద్యోగుల సంబంధించిన అన్ని రకాల సమస్యలపై చర్చించినట్లయితే బాగుంటుందని తెలంగాణ ఉద్యోగుల గజిటెడ్ ఆఫీసర్స్ నాన్ గజిటెడ్ టీచర్స్ పెన్షన్స్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల జేఏసీ సంఘంలో లచ్చిరెడ్డి సంఘం కూడా వచ్చి మా దాంట్లో విలీనం కావాలని లచ్చిరెడ్డి వర్గానికి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలిపించారు. అందరం కలిసి అందరూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు భుజం భుజం కల్పినట్లైతేనే అన్ని రకాల సమస్యలు పరిష్కారం అవుతాయని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా అన్నారు

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుక





తొర్రూర్ సెప్టెంబర్ 27 వాయిస్ టూడే: తొర్రూర్-పట్టణ కేంద్రం లో మండల పద్మశాలి సంఘం,బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యం లో ఘనం గా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. స్థానిక ఆర్ బిగెస్ట్ హౌజ్ ఎదురుగా ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాని కి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి.రాంచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,విగ్రహ కమిటీ కన్వీనర్ గడ్డం.ఈశ్వర్,మండల అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు,పోపా జిల్లా అధ్యక్షుడు బుదారపుశ్రీనివాస్,పూల మాల లు వేసి నివాళ లు అర్పించారు.తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక గొప్ప మహనీయుడని, వారు గొప్ప చరిత్ర కలిగిన ఉద్యమ నేత అని అన్నారు. తొర్రూర్ మండల కేంద్రం లో పద్మశాలీల కు కమ్యూనిటీ భవనానికి స్థలం మంజూరు చేయాలని,పద్మాశాలి కులస్థుల కు ఆర్థిక భరోస కలిపించే విధంగా సంక్షేమ ఫథాకాలు తీసుకు రావాలని,చేనేత రంగం కుంటు పడకుండ చేనేత సహకార సంఘాల పునఃరుద్ధరణ చేయాలని విజ్ఞప్తి చేసారు.బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.,భావి తరాల కు కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్ర తెలియ చేయడాని కి వారి జీవిత చరిత్ర ని పాఠ్యాంశం గా చేర్చాలని తెలియ చేశారు.నేతన్న ల పిల్లల కు ఉన్నత విద్య కై ఆర్థిక సహాకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ.,కొండా లక్ష్మణ్ బాపూజీ-ఒక పద్మాశాలీ ల నాయకుడే కాదని, వారు బహు జన నాయకుడని,వారి ని నేటి తరం యువత ఆదర్శం గా తీసు కోవాలని అన్నారు.వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి మాట్లాడతూ కొండ లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహ నీయుడు,స్వాతంత్ర్య సమర యోధుడు,తెలంగాణ జాతి పిత అని కొని యాడారు.ముఖ్య అతిధి గా విచ్చేసిన హానుమాండ్ల ఝాన్సీరెడ్డి-రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.,ఆచార్య కొండా లక్ష్మణ్ మూడు తరలా ఉద్యమాల ను చవి చూసిన మహ నీయుడని,వారు తెలంగాణ విమోచన కోసం,నిజాం నిరంకుశత్వాని కి వ్యతి రేకంగా,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమం లో ఉత్సాహం గా పాల్గొని పోరాడారని,బహు జనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసారన్నారు.పద్మశాలి కులస్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వ కృత నిశ్చయం తో ఉన్నది అని తెలియ చేశారు.చేనేత రంగాని కి ఊతం ఇచ్చే విధం గా,పాలకుర్తి నియోజక వర్గం లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు.కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ లు

భూసాని రాము,నర్మ్యాటి గజానంద్,ఎన్నమనేని శ్రీనివాస్, కర్నె నాగరాజు,ధరావత్ జైసింగ్,దళిత రత్న గుండాల నర్సయ్య,పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కందగట్ల సోమశేఖర్,జిల్లా నాయకులు కూరపాటి సోమయ్య,చిట్యాల శంకర్, కూరపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్,పట్టణ పద్మశాలి నాయకులు రేగొండ వెంకటేశ్వర్లు,వనం మోహన్,వెలిగేటి నాగేందర్,పోపా మండల నాయకులు కొండ్లె యాకన్న,తుమ్మ నాగేశ్వర్, జంజిరాల రవీందర్,యువ జన సంఘం నాయకులు కూరపాటి జగన్, కొండ్లె ఉమేష్,మార్గం హరిప్రసాద్, ఎన్నం.వెంకట్,కొండ్లె పూర్ణచందర్,మోతె విక్రమ్,మహిళ సంఘం నాయకులు చిదిరాల ఉమ,మోతె మమత,రేగొండ అంజలి, పద్మాశాలి నాయకులు బూర.పరమేష్, పెండెం.ఉప్పలయ్య, బత్తుల.జనార్ధన్,ఎనగందుల.సంతోష్,ఆడెపు.స్వామి,సంజీవ, దుస్స.వీరన్న,గౌరి.శ్రీనివాస్,దాసరి.చంద్రమౌళి,,చెన్న.సతీష్, గుండా.సురేష్,చిలుకమారి.భాస్కర్,కొండ్లె.పారిజాతం,చంద్ర శేఖర్,కళ్యాణపు.రాజు,తదితరులు,పాల్గొన్నారు.




## కరాటే పోటీలలో అత్యున్నత ప్రతిభను చాటిన శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు

తొర్రూర్ సెప్టెంబర్ 27 వాయిస్ టూడే: వరల్డ్ పునకోషి శుటోకాన్ కరాటే ఆధ్వర్యం లో ఆదివారం రోజన తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ,చాంబర్ ఆఫ్ కామర్స్, కంఠాయపాలెం రోడ్ శ్రీధర్ కరాటే అకాడమీ వారు నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవల్,కరాటే ఛాంపియన్ షిప్ లో శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు అండర్ 14 సం.లు యల్ రితీష్,బి అద్వైత,ఎం అన్విత్,కె శ్రీహిత, జి.మణిదీప్,కె శౌర్యరాము, కె.శివ, సాత్వక్, వి.మోక్ష,గౌతమ్, యస్.మణితేజ,జి.అరవింద్,పి ఈశ్వర్ అత్యుత్తమ ప్రతిభ ను కన బరచారు.ఈ సందర్భం గా పాఠశాల-ప్రిన్సిపాల్-పాలడుగుల.రవీందర్,మాట్లాడుతూ.,ఆత్మ రక్షణ తో,ఆత్మ విశ్వాసం,మంచి సమన్వయత్వం,క్రమ శిక్షణ అభివృద్ధి చెందు తాయని,కార్యక్రమం లో డిజియం-చేతన్,ఎజియం-పద్మాకర్.జెడ్ఎసి-శివకొటేశ్వర్ రావు,అకాడమీక్ డీన్-డి.యాకన్నగౌడ్.ప్రైమరీ,కొ-ఆర్డినేటర్-అశ్విని,ప్రైమరీ,ఇంచార్జ్-పుష్ప,ప్రీప్రైమరీ ఇంచార్జ్-శ్వేతారెడ్డి,కరాటే మాస్టర్ రాజు కుమార్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు-పాల్గొన్నారు. కార్యక్రమం లో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొని,ఉత్తమ ప్రతిభ ను కన బర్చిన విద్యార్థుల పట్ల ఎంత గానో గర్వం గా ఉందని తెలియ చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిద్దాం

### - పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 27: ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాల ను సాధిద్దాం అని పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ పిలుపిచ్చారు. శుక్రవారం నాడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శివానగర్ పొపా కార్యాలయంలో అయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ,తొలి,మలి తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు బాపూజీ అని,మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించిన గొప్ప వ్యక్తి అని, సహకరసంఘలకు,సృష్టికర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్,గోషికొండ సుధాకర్,ధర్మపురి రాజగోవిందు, మాటేటీ అశోక్ కుమార్, పెద్దురి పెద్దన్న,సుధాకర్,శ్రీధర్, రాజు తదిరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలి

**ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా సర్వే చేయాలి**

**అక్రమ మైనింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి**

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ జిల్లాకు సంబంధించిన ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ భూముల వివరాల నివేదికను అందజేయాలన్నారు. ఈ రెండు మండలాలలో అక్రమ మైనింగ్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కూడా ఆక్రమణకు గురి కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. భూముల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. వేలేరు మండలానికి సంబంధించి తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. గురుకుల పాఠశాలలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ కు అందజేసినట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా నిధులను కేటాయిస్తారని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మెరుగైన సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తన ధ్యేయమన్నారు. మిషన్ భగీరథ పథకం గురించి స్పందిస్తూ గ్రామాలు, గ్రామాలకు అనుబంధంగా ఉన్న ఆవాసాలలో ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం ప్రతిరోజు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహించాలని, రాబోయే దసరా, దీపావళి పండుగల సందర్భంగా రహదారులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండే విధంగా ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతీకరించడానికి తగిన ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందజేయాలన్నారు. పెద్ద పెండ్యాల, మల్లికుదుర్ల గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా మార్చడానికి తగిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ మండలాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి నిర్వహిస్తున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాలకు వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలు ఏవైనా సమస్యలపై వస్తే తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అధికారులు సమన్వయంతో నిబద్ధతతో పనిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నారు. వేలేరులోని కస్తూర్బా పాఠశాల భవనంపై మరో అంతస్తు నిర్మాణం చేయాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులను అందించాలని కలెక్టర్ కు సూచించారు. దీనిపై కలెక్టర్ ప్రావీణ్య వెంటనే స్పందించి ఎస్డీఎఫ్ నుంచి నిధులను కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అందజేస్తానని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డిఎంహెచ్ఓ డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు, వుట్కూరి వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రమణారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళ శాఖ ఆద్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.రమణన్న అభిమానుల ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి సంబరాలు చేశారు. బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి గుడిసే అయిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, నాయకులు యువకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టిఎస్ యూటీ ఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా జి సైదులు

వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం లో యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని గురువారం డివిజన్ ఆఫీస్ కోదాడలో సంఘ సమావేశంలో ఎన్నుకున్నారు. చింతలపాలెం మండల టి ఎస్ యుటి ఎఫ్ సంఘ అధ్యక్షుడిగా జి సైదులు. ఎంపీ పీ ఎస్ చింతలపాలెం, ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాస్. జడ్.పి.హెచ్ యస్ దొండపాడు, ఉపాధ్యక్షులుగా అలీ జడ్పీహెచ్ఎస్. చింతలపాలెం, మహిళా ఉపాధ్యక్షురాలు ఎన్ .విజయలక్ష్మి .యుపిఎస్ కిష్టాపురం, కోశాధికారిగా హర్షవర్ధన్ రాజు,ఎప్ డయు ఎప్ కన్వీనర్ సి హెచ్ బ్రహ్మయ్య. ఎంపీ పీ ఎస్ శోభనాద్రి గూడెం, ప్రభాకర్. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు సీనియర్ టీఎస్ యూటీఎఫ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో ప్రమాణం స్వీకారం చేశారు.



## ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు


వాయిస్ టుడే న్యూస్ మేళ్లచెరువు ప్రతినిధి: సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు,నైజాం రక్కసి కి ఎదురొడ్డి నిలిచిన ధీశాలి,తెలంగాణ తొలి దశ ,మలి దశ ఉద్యమాలకు ఆద్యుడు,చేనేత సంఘాల రూపకర్త స్వర్గీయ శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు మేళ్లచెరువు మెయిన్ రోడ్ నందు మండల పద్మ శాలి సంఘం, మేళ్లచెరువు గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో ఘనముగా జరిగాయి.నాయకులు లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు మిట్టకోలు సాయి కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజల కొరకు అహర్నిశలు తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని ఆ దిశగా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు, మరియు మహనీయుల కార్యక్రమాలు నిర్వహించటమే కాకుండా వారు కోరుకున్న ఆశయాల కొరకు పోరాటం చేసేందుకు ముందుకు వచ్చి సాధించినప్పుడే వారికి ఘన నివాళులు ఇచ్చిన వారం అవుతామని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం జరిగింది ఈ సందర్భంగా ప్రభుత్వం వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అలానే అందరూ ఐక్యత గా ఉండి లక్ష్మణ్ బాపూజీ ఆదర్శం తో మనం అంతా కలిసి ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మేళ్లచెరువు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మిట్టకోలు సాయి కుమార్, గ్రామ అధ్యక్షులు అవ్వారు రాజు, సామిలేటి రంగారావు, మామిడి గణేష్, చిలుకూరి శివ, యలగంధుల మధు, కొండలు, పిల్లలమర్రి శ్రీను, దామెర్ల అంజి, గంజి మంగారావు, నరేష్, రమేష్, యలమంద, చందు, అంజి, రామారావు, నాగమోహన్, విశ్వాశ్వరావు, మరియు మండల, గ్రామ పద్మశాలి సంఘ నాయకులు పాల్గొన్నారు

## వరంగల్ నూతన ఎంఇఓ అశోక్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన వడుప్సవరంగల్ జోన్ కమిటీ

వరంగల్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 27 శుక్రవారం రోజు సాయంత్రం వడుప్స వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ మండల ఎం.ఈ.ఓ. గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గంప అశోక్ కుమార్ ని మరియు ఖిలా వరంగల్ మండల నూతన ఎం.ఈ.ఓ. గా బాధ్యతలు స్వీకరించిన వి .ప్రసాద్ ని కమిటీ సభ్యులంతా మర్యాదపూర్వకంగా కలిసి బోకె ఇచ్చి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడుప్స (ట్రస్మా) జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్,ట్రస్మా జిల్లా సలహాదారులు పొన్నోజు . చక్రపాణి, వడుప్స వరంగల్ జోన్ కార్యదర్శి వేల్పుగొండ.శ్రీనివాస్, కోశాధికారి కూరపాటి మోహన్, జోన్ సలహాదారులు కొడిమెల.రవి, వడుప్స వరంగల్ జోన్ ప్రతినిధులు నందాల.చందర్ బాబు, నర్సింహా మూర్తి, పిట్టల.సురేష్,కూచన విశ్వేశ్వర్, కనుకుంట్ల.వేణుగోపాల్, అనిల్ తదితర కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 28 సెప్టెంబరు 2024



## శ్రీ భద్రకాళి ఉత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: అక్టోబర్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కలిసి అక్టోబర్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు వరంగల్ లో జరిగే శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందించి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శ్రీ భద్రకాళి దేవిశరన్నవరాత్రి ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి శేషు భారతి పాల్గొన్నారు.



## పర్యాటకం ద్వారానే ఉపాధి అవకాశాలు: డీపీఆర్వో

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: పర్యాటకం ద్వారానే అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని హనుమకొండ జిల్లా డీపీఆర్వో భానుప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ హరిత హెూటల్ లో పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి యం.శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాను ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డీపీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు వున్నాయని అన్నారు.వాటి అభివృద్ధికి కృషి చేస్తూ పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ మాట్లాడుతూ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువ టూరిజం క్లబ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వరంగల్ యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్ లో రెండవ స్థానంలో నిలవడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఖిలా వరంగల్ లో హెరిటేజ్ వాక్ మరియు పర్యాటక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గంగాదేవి పల్లిలో కూడా పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం హరిత హెూటల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటక రంగం ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పర్యాటక రంగం, శాంతి అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అయిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం తాడురి రేణుకా శిష్య బృందంతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. వల్స పైడి వ్యాఖ్యాతగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో హరిత హెూటల్ శ్రీనివాస్, అకౌంటెంట్ కుమారస్వామి, సూపర్ వైజర్ తాళ్లపెల్లి అజయ్, ప్రభుత్వ మార్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ వీ రామారావు ఏన్ ఏస్ ఏస్ కోర్డినే టర్ శ్రీనివాస్ పర్యాటక సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిగొండ రెవిన్యూ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి మరియు రాజా రామ్మోహన్ రాయ్ వర్ధంతి వేడుకలు



ముదిగొండ మండలం సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునిత ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి మరియు రాజా రామ్మోహన్ రాయ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా తహశీల్దార్ సునిత మరియు రెవిన్యూ సిబ్బంది ఇరువురి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసీల్దార్ సునిత మాట్లాడుతూ భారతదేశంలో మొదటి సామాజిక-మత సంస్కరణ ఉద్యమాలను రాజా రామ్మోహన్ రాయ్ ప్రారంభించారని అతని విశేషమైన ప్రభావం రాజకీయ, ప్రభుత్వ నిర్వహణ, విద్యా రంగాలలోనే కాకుండా హిందూమతం పైన కూడా కనపడుతుందని అన్నారు..అలాగే దేశ స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ సమస్యలపై జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి బాపూజీ అని.. రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేశారని.. బడుగు బలహీన వర్గాల చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్,జూనియర్ అసిస్టెంట్ జానీ పాషా,రమాదేవి,అబ్బాస్, ఆర్ఏ కర్ణ, సత్యానందం,రఫీ అటెండర్లు జానీ మియా,హరిక తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొన్న లోక్ సభ సభ్యురాలు

### కాకతీయుల చరిత్రపై అవగాహన అవసరం...




వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 27: ప్రపంచ పర్యాటక దినోత్సవం ను(సెప్టెంబర్ 27) పురస్కరించుకొని వరంగల్ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఖిలా వరంగల్ కోటలో ఏర్పాటు చేసిన వేడుకలలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎం పి మాట్లాడుతూ గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ నగరాన్ని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కొత్త ప్రదేశాల సందర్శన వల్ల విజ్ఞానం తో పాటు చారిత్రక అంశాలపై వాస్తవిక దృక్పదం అలవడుతుందని విహార యాత్రలు వినోదం కోసమే కాకుండా విజ్ఞాన సాధనలుగా, అనుభవ సారాలుగా మారాయన్నారు. చారిత్రక విశిష్టత లు కలిగిన ఓరుగల్లు ప్రాంతం లో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని . కాకతీయుల సామ్రాజ్యంలో ఓరుగల్లు నగరం రాజధానిగా విలసిల్లిందని కాకతీయులు నిర్మించిన అద్భుత ఆలయాలు, గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని వాటికీ పూర్తి స్థాయి గుర్తింపు లభించడం లేదని పర్యాటక రంగంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం అవసరమైన నిధులు మంజూరు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక రంగాలలో పర్యాటక రంగం ప్రముఖ పాత్ర వహిస్తుందని పర్యాటక రంగం పట్ల అవగాహన కలిగి సంస్కృతులను గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లాలో గల పర్యాటక ప్రాంతాలను విద్యార్థులు సందర్శించి కాకతీయుల చరిత్ర తో పాటు శిల్ప సౌందర్యం అద్భుతమైన కళా ఖండాల ప్రాశస్త్యం పట్ల అవగాహన కలిగిఉండాలన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం జిల్లాలో యువ టూరిజం క్లబ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పర్యాటకం యొక్క ప్రాముఖ్యత మరియు సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక విలువలపై సమాజంలో అవగాహన పెంపొందించడానికి నేడు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పర్యాటక రంగం యొక్క ప్రచారం, యువ టూరిజం క్లబ్ లను గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. హాస్పిటాలిటీ సెక్టార్‌లో నైపుణ్యం కలిగిన టూరిస్ట్ గైడ్‌లుగా మరియు వాలంటీర్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడ%శీ% చాలా అవసరం అన్నారు. ప్రతి కళాశాల మరియు పాఠశాల ఒక ప్రత్యేక టూరిజం క్లబ్‌ను ఏర్పాటు చేసి క్లబ్‌ల పనితీరుపై బాధ్యత వహించేలా ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్ కో-ఆర్డినేటర్ లను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

అంతకుముందు ఖిలా వరంగల్ ఖుష్ మహల్ నుండి మధ్య కోట శిల్పాల వరకు నిర్వహించిన ర్యాలీలో ఎం పి కలెక్టర్ అధికారులు, టూరిజం యూత్ క్లబ్ సభ్యులు, ఎన్ సి సి క్యాడేట్ లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ కలెక్టర్ ఖిలా వరంగల్ లోని కాకతీయ శిల్ప సంపదను కళాఖండాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా టూరిజం అధికారి శివాజీ, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల కళాశాలల అధ్యాపకులు, యూత్ టూరిజం క్లబ్ సభ్యులు, ఎన్సిసి క్యారెట్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

### మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

### ప్రజల మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6 నుంచి 12వార్డుల్లో రూ.4.70కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, పార్కుల నిర్మాణపనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేసి ఇప్పటికే పూర్తయిన పనులకు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గడిచిన పదినెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. త్వరలో మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తామని తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. మరో 4.30కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరుగుతాయని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్ , కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, నరసింహ, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ఫేహీమ్, సుధాకర్, రంగారావు, రామారావు, దుర్గ, గోపికృష్ణ, ఖయుమ్, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## అవాలతో కొండ లక్ష్మణ్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు

### దేశం గర్వించదగ్గ నేత కొండ లక్ష్మణ్




వాయిస్ టుడే సెప్టెంబర్ 27 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఉద్యమ శిఖరం, స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా వినూతంగా అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రాన్ని చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు, ఉద్యమ జీవి కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. గాంధీ స్ఫూర్తితో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. దేశం గర్వించదగ్గ నేత. అయన కళలు కన్న ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని కోరారు.

## తాహాసిల్దార్ కార్యాలయంలో " లక్ష్మన్ బాపూజీ" కి నివాళి



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో తహసిల్దార్ కార్యాలయములో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు. రాయికల్ తహసిల్దార్ కార్యాలయములో ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తహసిల్దార్, రాయికల్ యం.ఎ. ఖయ్యూం, నాయబ్ తహసిల్దార్, జే.గణేష్, సీనియర్ సహాయకులు బి.రమేష్, మండల గిర్దావారీ లు,దేవదాస్, పద్మయ్య మరియు కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బదురుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

### మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బధిర విద్యార్థిని, విద్యార్థులు తయారి చేసిన అనేక రకాల హ్యాండ్ క్రాఫ్ట్స్, కళాకృతుల స్టాల్‌ను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బధిర విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అలాగే విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన సందీపా రెడ్డి ని అభినందించారు అలాగే వారికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించినందుకు గాను వారిని శాలువాతో సన్మానించారు. అలాగే ఉపాధ్యాయుల విన్నపించినట్టుగా వచ్చే విద్యా సంవత్సరానికి బధిరుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కోర్సు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అలాగే ఇలాంటి ప్రతిభ కలిగిన యువతను ప్రోత్సహించేందుకు వారిలో మరింత నైపుణ్యం పెంచేందుకు 15 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నీ కూడా త్వరలో మిర్యాలగూడలో ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. అలాగే ఇలాంటి హ్యాండ్ మేడ్ ప్లాస్టిక్ రహిత వస్తువుల, తయారీలను , వాడకాలను పెంచడం వలన క్రమ క్రమంగా ప్లాస్టిక్ నీ పూర్తిగా నియంత్రించగలం అన్నారు. అందులో భాగంగానే మొదట ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.దీనికి మీ అందరి సహకారం చాలా అవసరం అని అన్నారు. అనంతరం జూనియర్ కళాశాల భవనం నిర్మాణం పూర్తికకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని క్లాస్ రూమ్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అతి త్వరగా నిర్మాణ పనులు పూర్తి అయ్యే విధంగా అధికారులకు ఆదేసిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి కళాశాల ప్రిన్సపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 220 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు



**జాయింట్ కలెక్టర్ చిన్న రాయుడు**

**ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సాంకేతిక శిక్షణా సదస్సు**

**ప్రస్తుత ఖరీఫ్ సీజన్ తాత్కాలిక సేకరణ లక్ష్యం 2.30 లక్షల మెట్రిక్ టన్నులు**

**గత ఖరీఫ్ కంటే క్వింటాల్‌కు రూ.117లు అధిక ధర చెల్లింపు**

**జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో సమన్వయ శాఖల దిశా నిర్దేశనం**

**ఆర్ ఎస్ కె వారీగా గన్ని బ్యాగుల కేటాయింపులు పూర్తి**

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): ఖరీఫ్ సీజన్ 2024-25 లో ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 220 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు. శుక్రవారం శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో రాజమహేంద్రవరం డివిజన్ పరిధి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేసేందుకు సాంకేతిక శిక్షణా, అవగాహనా సదస్సు కు ముఖ్య అతిథిగా జెసి చిన్న రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ సందర్భంలో విశ్లేషణ, నాణ్యత ప్రమాణాలు విషయములో హేతుబద్ధత పాటించాలన్నారు. ఇందుకు సంబంధించి విధి విధానాలు రూపొందించినట్లు చెప్పారు. ఇప్పటికే రైతుల వారీగా మిల్లులకు ట్యాగ్ చేసామన్నారు. ఈ పంట నమోదు చేసినట్లు అందుకు అనుగుణంగా ఈ క్రాప్ బుకింగ్ చేపట్టనున్నట్లు జెసి చిన్న రాముడు తెలిపారు.

తేమ శాతం 17 శాతం మించకుండా చూసుకోవాలన్నారు. అందుకు అరబట్టే ప్రక్రియ విధానాలని సమయానుకూలంగా ఆచరించా లన్నారు. ధాన్యం విశ్లేషణ, నాణ్యత ప్రమాణాలు విషయములో మట్టి ఒక శాతం, గడ్డి - చెత్త ఒక శాతం, చెడిపోయిన రంగుమారిన 5 శాతం, పరిపక్వం, ముడుచుకునే 3 శాతం ఉండవొచ్చు అన్నారు. క్వింటాల్ కు కామన్ వెరైటీ 2300 రూపాయలు, గ్రేడ్ - ఏ వెరైటి 2320 రూపాయి ల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని, గత ఏడాది కంటే 117 రూపాయి లు అధికంగా పెంచడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి లో వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సహాయకులు క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన బాధ్యత పై శిక్షణా తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. రాజమండ్రీ డివిజన్ పరిధిలో 2024-25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో రాజమండ్రీ రూరల్ నియోజక వర్గంలో 10, రాజానగరం నియోజకవర్గంలో 43, అనపర్తి నియోజకవర్గంలో 28, గోకవరం మండలం లో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెరసి 94 రైతు సేవా కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. రాజమండ్రీ డివిజన్ పరిధిలో ఇందుకోసం 94 మంది టెక్నికల్ సహాయకులు 94 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించినట్లు చెప్పారు. రైతు వారీగా ఆధార్ కార్డు వివరాలతో గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాప్ బుకింగ్, కోత చేపట్టే షెడ్యూలు, బహిరంగ మార్కెట్ లో అమ్మకాలు, ఆర్ ఎస్ కె కేంద్రానికి వొచ్చే ధాన్యం వివరాలు నమోదు చేయాలన్నారు. సాంకేతిక సహాయకులు ఆర్ ఎస్ కె వారీగా క్రాప్ బుకింగ్, షెడ్యూల్ వివరాలు నమోదు లతో పాటుగా గన్ని బ్యాగులు, లేబర్, రవాణా వ్యవస్థకు సంబంధించిన డేటా ఎంట్రీ లని చేపట్టాల్సి ఉంటుందన్నారు. తదుపరి ట్రక్కు షీట్ జనరేట్ చేయాలన్నారు. ప్రతి వాహనానికి జియో ట్యాగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి వాహనాల కదలికలను పర్యవేక్షణ చేయాలన్నారు.పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి. రాధిక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో మొత్తం 220 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సిద్దం చేసినట్లు తెలిపారు. అక్టోబర్ చివరి వారంలో ధాన్యం కొనుగోలు, సేకరణ కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించామన్నారు.

కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఆర్ శ్రీరాములు నాయుడు, జిల్లా మేనేజర్ (పౌర సరఫరాల) టి. రాధిక, ఇంచార్జ్ జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్. నాగంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఏ ఎస్ వో జి. త్రినాధ్, మండల స్థాయి అధికారులు, మండల, గ్రామ వ్యవసాయ, పౌర సరఫరాల, రెవెన్యు అధికారులు, సిబ్బంది, ఆర్ ఎస్ కె సాంకేతిక సహాయకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:దేశ సేవకు అంకితమై తెలంగాణ స్వయంపాలన కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటాలు నడిపిన తొలితరం ఉద్యమాలకు ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ. యాదగిరిగుట్ట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ పట్టణ పద్మశాలి కులభందవులు.మరియు పట్టణ బహుజన నాయకులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ భాపూజిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బహుభాషా కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడుగా, అనంతర కాలంలో తెలంగాణ స్వయంపాలన కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటాలు నడిపిన తొలితరం ఉద్యమనేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి అజరామరమని అన్నారు. రాజకీయవేత్తగా తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు తెలంగాణ సోయి కలిగిన ప్రతి ఒకరికీ ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భందరపు బిక్షపతి గౌడ్,సింగిల్ విండో వైస్ చైర్మన్ కటబత్తిని ఆంజనేయులు నేత,,మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్.టీడీపి పట్టణ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీరామ్ మూర్తి, కూరగాయల కృష్ణ,, గుండు వెంకటేష్ గౌడ్,రమేష్ గాంధీ,తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలోని ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**లకారం ట్యాంక్ బండ్ ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఖమ్మం ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం**

ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా కేంద్రంలోని లాకారం ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన రామ్మూర్తి ఈ సందర్భంగా అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన యోధుడు అలాగే తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమాలు క్రియాశీలకంగా పూజించిన మహోన్నత వ్యక్తి తెలంగాణ ఉద్యమము మన సొంత ఇంటినే ఇచ్చిన మహోన్నత వ్యక్తి జలదృశ్యంలో మొదలై తెలంగాణ సాధించుకున్న తెలంగాణ చూడకుంటనే వెళ్లిన మహానేతకు ఘన నివాళులర్పిస్తూ ఆయన ఆశయ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాల హక్కులు సాధించుకోవడానికి బహుజనుల అందరం కలిసికట్టుగా ఉద్యమం ఉంచాల్సిన అవసరం ఉందని తెలంగాణ కోసం తన మంత్రి పదవిని వదులుకున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి పీఠం తునప్రాయంగా వదులుకున్న మహనీయుడు చాకలి ఐలమ్మ దొరలు జైల్లో పెడితే కేసు వాదించి గెలిపించిన కొండా లక్ష్మణ్ బాబూజీ సేవలు మరువలేనియని కొనియాడారు బహుజనుల హక్కుల కోసం సామాజిక తెలంగాణ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోతగాని రమణ కుమార్, జిల్లా కార్యదర్శి మోరం పాపారావు, విద్యార్థిసంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్, నగర కార్యదర్శి గజవెల్లి లక్ష్మి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కళాశాలలోని విధ్యార్థుల హాజరు శాతం, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గురించి ప్రిన్సిపాల్ తెలుసుకున్నారు. కళాకాలలోని తరగతి గదికి వెళ్ళి విద్యార్థుల సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని ప్రిన్సిపాల్ మంజుల, అధ్యాపకులతో విధ్యార్థులతో సమావేశమై మీకు ఏమైనా సమస్యలు ఉంటే -చేప్పమని మల్లన్న అడిగారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. మంజుల మాట్లాడుతు కళాశాలకు రక్షణగా ప్రవారి గోడ కావాలని విద్యార్థులకు మధ్యహ్న భోజనం సదుపాయం కావాలని తేలియజేశారు. విధ్యార్థులు తమకు కాళాశాల బస్టాండ్ నుండి కాలేజ్ దూరంగా ఉందని ప్రత్యేక బస్సు పదుపాయం ఉదయం,సాయత్రం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్. అధికారి. పి.రాంబాబు, అధ్యాపకులు అసహిల్ రాజు, క్రిష్ణ, రమేష్, హైమవతి, లులరాం, నాగలక్ష్మి, సుబ్బలక్ష్మి అంత నర్సింహ్మ రచిత, మరియు నాన్ ఉంచింగ్ సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.





## రోడ్డు భద్రత నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

ఏలూరు, సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి) రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతా నియమాలపై ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్,ఏలూరు డి.ఎస్.పి డి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు, సిబ్బందితో ఏలూరు అమీనా పేట లో గల శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్ లతో రోడ్డు ప్రమాదాల నివారణ ,నేర నియంత్రనే లక్ష్యంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అలాగే రాత్రి వేళలో జరిగే నేరాల నియంత్రణ కు సంబంధించి ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ , రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వివియన్ గ్లోబల్ టెక్నాలజీస్ టీం ఏలూరు వారి ద్వారా రూపొందించబడిన అత్యాధునిక క్యూఆర్ కోడ్ ను ఏలూరు పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క వాహనానికి అందజేస్తున్నట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసిన వెంటనే ఆటో యజమాని వివరాలు అడ్రస్సు, ఆటో ఏ స్టాండ్ వద్ద ఉంది ఫోన్ నెంబరు ఆధార్ నెంబర్లను క్యూఆర్ కోడ్ లో పొందుపరిచినట్లు చెప్పారు.ఈ క్యూఆర్ కోడ్ కలిగిన కార్డులను ప్రతి ఆటో ఓనర్ లకు ఆటో లకు ఇస్తున్నట్లు దాన్ని ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ఆటో లో కనిపించే విధముగా ఉంచాలని పేర్కొన్నారు. ఆటోలలో ప్రయాణించే వారు ముందుగా క్యూఆర్ ఫోటో తీసి సంబంధిత రక్త బంధువులకు పంపిన ఆటో మూమెంట్ను జి.పి.ఆర్.ఎస్ సిస్టం ద్వారా గమనాన్ని తెలియ చేస్తుందని అన్నారు. తద్వారా ఏదైనా నేరం జరిగినప్పుడు నేరస్తులను గుర్తించి బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు పోలీస్ అధికారు లకు వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రంగా రావ,ఆర్ఎస్ఐ అమరేశ్వర రావు, శానం రమేష్ బాబు ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా బాణసంచా తయారు చేస్తే కఠిన చర్యలు

## తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి) : జిల్లాలో అక్రమంగా బాణసంచా తయారు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ పేర్కొన్నారు. బాణసంచా అక్రమంగా తయారీ సరఫరా విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. లైసెన్సు కల్గిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి బాణసంచా తయారీ లేదా విక్రయాలు చేయాలి అని ఎస్పీ సూచించారు. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి గా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార స్థలాల్లో లేదా అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్ పి హెచ్చరించారు. దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అంతట దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు ఉండాలని, బాణసంచా గోడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలి అని పేర్కొన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలి, దురదృష్టవసాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు.

ప్రతీ దుకాణం వద్ద ఫైర్ ఎక్సటింగిశేర్స్ (అగ్నిమాపక యంత్రాలు), తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. మైనర్లను బాణసంచా నిల్వ, తయారు, విక్రయాలు చేసే కేంద్రాల వద్ద పనుల్లో పెట్టుకోకూడదని హెచ్చరించారు. లైసెన్సు కలిగివ్ను విక్రయదార్లు లైసెన్సు లేని వ్యాపారులకు బాణాసంచా విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే, దానికి లైసెన్సు దారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు.అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలి అని ఎస్ పి సూచించారు.జిల్లాలో రహస్యంగా మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్న,నిల్వ ఉంచిన, విక్రయిస్తున్న విషయం తెలిస్తే 112 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

## రాసి సీడ్స్ స్విఫ్ట్ పత్తి సూపర్

### గ్రామాల రైతులు



వాయిస్ టుడే సెప్టెంబర్ 27( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని లింగారెడ్డిపల్లి, అలిరాజ్ పేట, ఇటిక్యాల, గ్రామల్లో రాసి సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రాసి స్విఫ్ట్ పత్తి మేఘ ప్రదర్శన క్షేత్రం జరిపారు. పత్తి పంటలపై అవగాహన కల్పించారు. గ్రామంలో రాసి సీడ్స్ స్విఫ్ట్ పత్తిని గ్రామస్తులతో కలిసి రాసి సీడ్స్ రాం ఎల్ వి ప్రసాద్ టిమ్ మనోజ్ కుమార్ హనుమాన్ ఫర్టిలైజర్ నాగరాజు పరిశీలించారు. పత్తి చేను ఎల్లప్పుడూ పచ్చగా వుంటూ అధిక కాయలను నిలుపుకొని అధిక దిగుబడి వచ్చే నూతన వంగడం వస్తుందని సూచించారు. రైతులకు కావలసిన ప్రొడక్ట్స్ హనుమాన్ ఫర్టిలైజర్ లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.



## బీసీ సాధికారిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీనివాసరావు

హైదరాబాద్ ,సెప్టెంబర్ 27(వాయిస్ టుడే ప్రతినిధి.) బీసీ సాధికారిక సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా గడల శ్రీనివాసరావు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆ సందర్భంగా బీసీ సాధికారిక సంఘం గౌరవ అధ్యక్షులు మరియు బీసీ సాధికారిక సంఘం జనరల్ సెక్రటరీ జల్లేపల్లి వెంకటేశ్వరరావు ,జే వి ఆర్ జిహెచ్ఎంసి గౌరవాధ్యక్షులు మహేందర్ పటేల్ ,జిహెచ్ఎంటి మహిళా అధ్యక్షురాలు అంజలి యాదవ్, బాలకృష్ణ పటేల్ వాసు కలిసి శాలువాతో పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు జనరల్ సెక్రటరీ జెవిఆర్ మాట్లాడుతూ వైద్య శాఖలో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గా తెలంగాణ రాష్ట్రానికి కరోణ కాలంలో ఎన్నో ప్రభుత్వపరంగానే కాకుండా ,ఉదార స్వభావంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అట్టడుగు వర్గాలకు వెల్ఫేర్ సంస్థల ద్వారా సొంతంగా కూడా ప్రజలకు ఎనలేని సేవ చేశారని వారి సేవలు ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలకు అత్యంత అవసరంగా భావించి బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సరైన సమయంలో సరైన నాయకత్వం వహించి తెలంగాణలో బహుజనులను ముందుకు నడిపిస్తారని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. గడల శ్రీనివాసరావు లాంటి సేవా దృక్పధం ఉన్న వాళ్లు మన తెలంగాణ సమాజానికి అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్




సూర్యాపేట టౌన్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులోజరిగినసిపిఎం పార్టీ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చి9 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని, అనేకమంది అర్హత కలిగిన రైతులు మాకు కాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు.పేదలకు ఇస్తామన్న హామీలు అమలు చేయకుంటే ప్రజా పోరాటాలకు సిద్ధం అవుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న అప్రజా స్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. దేశ భవిష్యత్తు ను మార్చేది మార్క్సిజమేనని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ప్రజలు సిద్ధం కావాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మరిపెల్లి వెంకన్న, గోరుగంటి రమేష్, మరి పెల్లి రేణుక, బత్తినివెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి

మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయము నందు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిమాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి ముఖ్యనేతలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారులి. ఈ కార్యక్రమములో మాజీ ఏఎంసీ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లు ధనావత్ చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు కుర్రా చైతన్య, రమావత్ కమిలి భీమ్లు నాయక్, తలకొల సుజాత, సాధినేని స్రవంతి శ్రీనివాస రావు, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, బల్లెం దేవకమ్మ అయోధ్య , మాలోతు రాణి శ్రీను నాయక్, నల్లమోతు సాంబశివ రావు, తలకొల శ్రీధర్ రెడ్డి, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## చైతన్య నారాయణ విద్యాసంస్థలు స్కాలర్షిప్ టెస్టులంటు విద్యార్థులను మోసం చేస్తున్నాయి

### ఏఐఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర నాయకుడు అల్లి సాగర్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 27 2024 (వాయిస్ టుడే) : చైతన్య, నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులను మోసం చేస్తున్నారని ఏ ఐ ఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర నాయకుడు అల్లి సాగర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కూడా స్కోర్, టాలెంట్ స్కాలర్షిప్లంటు వేల సంఖ్యలో విద్యార్థులతో రిజిస్ట్రేషన్లు ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు, విద్యార్థులను మోసం చేస్తూ వారి వద్ద నుండి ఎంట్రన్స్ ల కోసం అంటూ దీనిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇస్తామంటూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులకి ఆశ చూపి మోసం చేస్తున్నాయి. కానీ ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులకు ఈ టెస్టుల ద్వారా స్కాలర్షిప్ ఇవ్వడం జరిగిందో ఒక స్పష్టమైనటువంటి వివరాలు అటు విద్యాశాఖ దగ్గర గాని, ఇటు పాఠశాల కళాశాల మేనేజ్మెంట్ల దగ్గర గాని, కళాశాల యాజమాన్యం దగ్గర కూడా ఉండమన్నారు. ఇలా విద్యార్థులను 100 కోట్లు 1000 కోట్లు స్కాలర్షిప్ లంటూ విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను రకరకాల పేర్లు పెట్టి వారిని ఆశ చూపించి దాని ఆసరాగా చేసుకుని వారి డేటాను, సేకరించి ప్రతిభ చూపిన విద్యార్థులను తమ విద్యాసంస్థలలో అడ్మిషన్లు తీసుకొని ఎంతో కొంత ఫీజు రాయితీ ఇచ్చి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నా చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా 100 కోట్లు 1000 కోట్లు స్కాలర్షిప్ టెస్టులంటూ వీర నిర్వహిస్తున్న స్కోర్, స్కాలర్షిప్ టెస్ట్ వెంటనే ఆపివేయాలని, లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# గ్యాస్ సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వివేక్

### మున్సిపాలిటీలో పలు వార్డులలో 14 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనుల శంకుస్థాపన



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం రూ 500 కే సబ్సిడీ ద్వారా గ్యాస్ అందిస్తున్నట్టు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. అనంతరం మున్సిపాలిటీలోని 1, 12 వ వార్డులో 14 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ సబ్సిడీలో లింక్ చేయని వారికి రాయితీ రావడం లేదని ఇబ్బందులు ఉన్నాయని, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ని ఇటీవల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలిసి సమస్యలను వివరించారని అన్నారు. త్వరలోనే అందరికీ మహాలక్ష్మి పథకం అందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరోగ్యారంటీలు అమలు చేస్తారో లేదో అని అపోహలు ఉండేవని,మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలు చేస్తున్నామని,ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి నెలకు 300 కోట్లను ఆర్టీసీకి కడుతున్నామని తెలిపారు.మహిళల మేలుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయలను ఐదు దఫాలుగా రుణమాఫీ చేసిందని, అదే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఒకేసారి రుణమాఫీ చేసిందని తెలిపారు. 60 వేల కోట్ల అప్పులను గత ప్రభుత్వం 7 లక్షల కోట్లకు పెంచిందని అన్నారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు క్యాతనపల్లి రైల్వే గేట్ వద్ద ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఆర్ఓబిని మంజూరు చేశానని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్ ఓబి పనులు పూర్తి చేయలేకపోయారని అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్ ను త్వరమే ఆర్ఓబి పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గత ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో రోడ్లు డ్రైనేజీలను ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపాలిటీలో వాడలు అస్తవ్యస్తంగా తయారైంది అని అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒక్కొక్కటిగా రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలను చేపడుతున్నామని అన్నారు. త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మందమర్రి ఎమ్మార్వో పి సతీష్ కుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## యాదాద్రి లాడ్జీల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఏసిపి రమేష్ కుమార్

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట లో లడ్జీలకు వచ్చే వారి పూర్తి వివరాలు,సీసీ కెమెరాల పనితీరు సరిగ్గా ఉండాలి నిర్వాహకులకు ఆదేశించిన ఏసిపి రమేష్ కుమార్.. రోజు వారి రూములు అద్దెకు ఇచ్చే యజమానులు,నిర్వహకులతో ఏసిపి రమేష్ కుమార్,సీఐ రమేష్ సమావేశం నిర్వహించారు. లాడ్జిల నిబంధనలు పాటించాలని, ఏ మాత్రం అనుమానం కలిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## తెలంగాణ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ నియామకం

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 28 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా తెలంగాణ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ నాయకత్వం మరియు రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్ మరియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లయ్య మహర్షి మరియు జేపీఎఫ్ రాష్ట్ర చైర్మన్ జిల్లా ఇన్చార్జ్ బాధ్యులు చింతకింది సింగరయ్య అధ్యక్షతన ఈరోజు సిద్దిపేట జిల్లా కమిటీని సభ్యులందరి సమక్షంలో అందరి ఆమోదయోగ్యంతో ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు నుండి ప్రస్తుతం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా పొన్నాల రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రపు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా గొర్ల విజయకుమార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పొన్నాల సంజీవ్ జిల్లా ప్రచార కార్యదర్శిగా మంద దయాకర్ జిల్లా కార్యదర్శిగా బోయిని రమేష్ మరియు జిల్లా కార్యదర్శిగా వేల్పుల సామెల్ జిల్లా సహాయ కార్యదర్శిగా బొద్దుల శ్రీనివాస్ జిల్లా కోశాధికారిగా ఎలికట్ట నరసయ్య మరియు జిల్లా కార్యవర్గ సభ్యులుగా తలారి నగేష్ భువనగిరి శేషు మరియు సభ్యులు రాష్ట్ర జాతీయ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.




## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కొండపై కూచిపూడి నాట్య ప్రదర్శన

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కావ్యాంజలి డ్యాన్స్ అకాడమి హైదరాబాద్ బృందం చే నృత్యా ప్రదర్శన,కావ్య శ్రీ,,సరిత ప్రవీణ్ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు..ఆహూతులను అలరించారు..

## రిజిస్టర్ పోస్టు ద్వారా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు ఫిర్యాదు

### సురక్షిత త్రాగునీరు రావడం కుళాయి లేదు



రాయికల్(వాయిస్ టుడే): కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన తునికి నాగరాజ్ రిజిపోస్ట్ ద్వార ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లకు ఫిర్యాదు చేశారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గ్రామంలో సురక్షిత మంచినీటి భావి నీరు గతంలో గ్రామస్తులు అందరూ వినియోగించుకోగా నీటి బావి కి చుట్టూ కాంక్రీట్ స్లాబ్ పోయగా గ్రామానికి అనుసంధానంగా పైపులు ధ్వసం అయ్యాయని దాంతో గ్రామస్తులకు సురక్షిత మంచి నీరు రావడం లేదని ఇట్టి విషయం సదురు గుత్తేదారును మరమ్మత్తు చేపించామని మౌఖికంగా కోరగా అయన నా బిల్లు వచ్చే దాక నీటి కనెక్షన్ పునరుద్దరించాను అని అంటున్నారు దాంతో నీరు అందక గ్రామస్తులు ఇబ్బందులు పాడుతున్నారు తెలిపారు తక్షణమే మరమ్మత్తు చేపించి సురక్షిత నీరు వచ్చేలా చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

## బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆకస్మిక తనిఖీ



అనంత పురం సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : పాఠశాలలో వంట గదిని పరిశీలించగా ఎండిపోయిన ఆకుకూరలు,నాసిరకం కూరగాయలు,చిన్న సైజు కోడిగుడ్లు చూసి ఎమ్మెల్యే శ్రావణి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు.పాఠశాల ఆవరణలో నాటడానికి తెచ్చిన మొక్కలు ఎండి పోయి ఉండటంతో ఎమ్మెల్యే శ్రావణి పాఠశాల సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాలలోని బయలు ప్రాంతంలో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగి ఉండడంతో హాస్టల్ భవనంలోకి పాములు,విష కీటకాలు వస్తున్నాయి వెంటనే పరిసరాలు శుభ్రం చేయాలనీ యాజమాన్యాన్ని ఆదేశించారు.అలాగే హాస్టల్ లోని టాయిలెట్స్ లో కనీసం తలుపులకు తాళాలు లేవు,అలాగే విద్యార్థులకు వేడి నీళ్లు అందించే వాటర్ గీజర్ పని చేయకపోవడంతో చలి కాలంలో విద్యార్థుల పరిస్థితి ఏంటి అని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు.అలాగే విద్యార్థినులకు ఇచ్చే మందులు,శానిటరీ కిట్లు కాలం చెల్లినవి ఎందుకు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే 7 నెలల నుండి ఆయాలకు,స్వీపర్లకు జీతాలు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.గత వైసిపి ప్రభుత్వం నాడు నేడు అని ఆర్భాటాలు తప్ప విద్యార్థులకు ఎలాంటి వసతులు లేవు అని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ బాటలో ధర్మ సమాజ్ పార్టీ

### కర్రోళ్ల రవిబాబు రాష్ట్ర కార్యదర్శి



వాయిస్ టుడే సెప్టెంబర్ 27 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజు సారధ్యంలో తెలంగాణ గడ్డమీద బీసీ ఎస్సీ ఎస్టీల స్వరాజ్య సాధనే ధ్యేయంగా పనిచేస్తుందని కొండా లక్ష్మణ్ బాపూజీకి అనగారిన వర్గాల రాజ్యాధికారమే ఘనమైన నివాళిగా ధర్మ సమాజ్ పార్టీ భావిస్తుందనీ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబు న్యాయవాది అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ ప్రారంభ కాలము నుండి కొండా లక్ష్మణ్ బాపూజీ కలలుగన్న రాజ్య స్థాపన కొరకు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను రాజ్యాధికారం కోసం చైతన్యం చేస్తూ రాబోయే రోజుల్లో ఆ వైపుగా నిర్మాణం చేస్తామని దానిలో భాగంగానే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అగ్రకులాలతో తలపడటానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహరాజ్ రాష్ట్ర నాయకులు జ్యోతి జిల్లా నాయకులు చందు, యాదగిరి,బుగ్గరాజు,ప్రసన్న సురేష్,నందు,ఎల్లయ్య,షఫీ పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జంగం కళా, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి ,కౌన్సిల్ సభ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ డి స్వామి ,రెవిన్యూ ఆఫీసర్ కే.సతీష్ కౌన్సిల్ సభ్యులు కో- ఆప్షన్ సభ్యులు కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

